పోలీస్ వ్యవస్థకు మంచిపేరు వచ్చేలా పని చేయాలి : ఎస్పీ

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త : శిక్షణ ముగిసిన తర్వాత తెలంగాణ పోలీస్‌కు మంచిపేరు వచ్చే విధంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి సూచించారు. శుక్రవారం శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్న కానిస్టేబుల్‌లతో ఇంట్రాక్ట్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొని మాట్లాడారు వికారాబాద్ డిటిసిలో చాలా ఆహ్లాదకరమైన వాతావరణం ఉంది. ప్రతి ఒక్కరు శిక్షణ కాలంలో ఇస్తున్న శిక్షణను క్రమశిక్షణతో,ఏకగ్రాతతో, కష్టపడి పూర్తి చేసి పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు మంచిపేరు వచ్చే విధంగా పనిచేయాలని అభ్యర్థులు ప్రతి రోజు ఎదో ఒక మంచి విషయం నేర్చుకోవాలని, ఎవ్వరు కూడా చెడు వ్యసనల జోలికి వెళ్లకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, శిక్షణ కాలంలో చేస్తున్నటువంటి యోగ, మెడిటేషన్, వ్యాయామంలను శిక్షణ అనంతరం కూడా కొనసాగిస్తూ ఆరోగ్యాలను కాపాడుకోవాలని, జూలై1 నుండి మారుతున్న చట్టాలపైన, సైబర్ నేరాలు. ఫైనాన్షియల్ ఫ్రాడ్స్ పైన కూడా అవగాహన పెంచుకోవాలని ఎస్పీ తెలిపారు. టిడిసి ప్రిన్సిపాల్ మురళిధర్,డిటిసి డిఎస్పీ విజయ్‌కుమార్, ఎఆర్ డిఎస్పీ వీరేష్, డిటిసి ఇన్స్‌పెక్టర్ వెంకట్రాం, పిసిఆర్ ఇన్స్‌పెక్టర్ ప్రమీల, ఆర్ఐ నాగరాజు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన సదస్సు

బిజెపి భువనగిరి పార్లమెంట్ లీగల్ సెల్ కన్వీనర్ అడ్వకేట్ విజయ్ నాయక్

యాచారం జూన్28,ప్రభాతవార్త : యాచారం మండలం తక్కలపల్లి తండా గ్రామపంచాయతీ చెందిన బిజెపి భువనగిరి పార్లమెంట్ లీగల్ సెల్ కన్వీనర్ అడ్వకేట్ విజయ్ నాయక్ కొత్త క్రిమినల్ చట్టాల అవగాహనపై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.శుక్రవారం విలేకరులతో విజయ్ నాయక్ మాట్లాడుతూ...అమల్లోకి వచ్చిన క్రిమినల్ చట్టాలపై అవగాహన కల్పించాలనే ముఖ్య ఉద్దేశంతో ఫోరమ్ ఫర్ నేషనలీస్ట్ తింకర్స్ వారి ఆధ్వర్యంలో జూన్30వ తేది ఆదివారం కేశవమేమోరి యల్ కాలేజీలోని సర్దార్ పటేల్ ఆడిటరీయం,నారాయణ గూడలో ఈ సదస్సును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,హైకోర్టు న్యాయమూర్తులు సురేందర్,జిస్టిస్ మాధవి దేవి,జిస్టిస్ లక్ష్మినారాయణ ,కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన కల్పించనున్నారు.కావున ఈ సదావకాశాన్ని న్యాయవాదులు,లా విద్యార్థులు,యువకులు ఉపయోగించుకోవాలని కోరారు.

అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించాలి

కాలేజీల నిర్మాణాల నిమిత్తం భూసేకరణ చేపట్టాలి
భగీరథతో ఇంటింటికి మంచినీరు అందించాలి
వైద్యుల నియామకానికి ప్రతిపాదనలు అందించాలి
ప్రతి వారం నిర్వహించే సమీక్షలో ప్రగతి ఉండాలి
కొడంగల్ అభివృద్ధిపై సమీక్షలో కలెక్టర్ ప్రతీక్ జైన్

కొడంగల్,జూన్ 28ప్రభాతవార్త : కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి గాను కడా క్రింద మంజూరైన నిధులతో పనులను వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు.శుక్రవారం కొడంగల్ కడా కార్యాలయంలో కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి మంజూరైన నిధులతో చేపట్టాల్సిన పనులపై నారాయణపేట్ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌తో కలిసి నారాయణపేట్,వికారాబాద్ జిల్లాల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనులను అధికారులు తమ శాఖలకు నిర్దేశించిన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలన్నారు.మంజూరైన పనులకు టెండర్ల ప్రక్రియను వేగవంతం చేసి పనులను ప్రారంబించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రోడ్ల విస్తరణ,రోడ్ల బలోపేతంకు సంభందించి పంచాయతీరాజ్,ఆర్‌అండ్‌బీ శాఖల ఇంజనీర్లు ప్రత్యేక దృష్టి సారించి పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.వివిధ కాలేజీల నిర్మాణం నిమిత్తం భూసేకరణ చేపట్టాలని,భూసేకరణ విషయంలో ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు. కొడంగల్‌లో ప్రభుత్వ ఆసుపత్రుల భవనాల నిర్మాణాల నమూనాలు,వైద్యుల నియామకానికి ప్రతిపాదనలు సమర్పించాలని సంభందిత అధికారులకు కలెక్టర్ సూచించారు.మిషన్ భగీరథ కింద ప్రతి ఇంటికి మంచినీరు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.నీటి ట్యాంకుల నిర్మాణాలకు, పైపులైన్ పనుల నిమిత్తం అవసరమైన నిధుల నిమిత్తం ప్రతిపాదన పంపించాలని కలెక్టర్ తెలిపారు.కడా కింద నియోజకవర్గంలో మంజూరైన చెక్‌డ్యాంల నిర్మాణ పనులపై,అటవీ శాఖ భూముల్లో జరుగుతున్న పనులపై కలెక్టర్ సంభందిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోడ్లలో ఎక్కడా కూడా గుంతలు ఉండరాదని,ప్యాచ్ వర్క్ పనులు చేపట్టాలని,ప్రతి వారం నిర్వహించే సమీక్షలో ప్రోగ్రెస్స్ ఉండాలని, కొడంగల్ నియోజకవర్గానికి సంభందించిన గురుకుల పాఠశాలలు స్థానికంగా ఉండేలా అదేవిధంగా వసతి గృహాల నిర్మాణాలవై స్థల సేకరణ చేపట్టి వివిధ సంక్షేమ శాఖలకు కేటాయించాలని సూచించారు.అనంతరం కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని అకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ప్రతి వార్డును పరిశీలించి అక్కడి పరిస్థితులను రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు.ఎంత మంది డాక్టర్‌లు,అంబులెన్స్‌లు ఎన్ని అంటూ పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రికి వచ్చే పేషంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు.సమీక్షా సమావేశంలో కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి,తాండూర్ ఆర్డీఓ శ్రీనివాస్,వివిధ శాఖల అధికారులు,డిసిఎచ్ఎస్ ప్రదీప్,డాక్టర్‌లు తదితరులు పాల్గొన్నారు.

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్, హాజరైన వివిధ శాఖల అధికారులు

జిల్లా ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్

తాండూరు, జూన్ 28, ప్రభాతవార్త : జిల్లా ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. శుక్రవారం తాండూరు పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా ఆసుపత్రిలోని ప్రతి వార్డును క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో త్రాగునీరు, పారిశుధ్య వ్యవస్థను పరిశీలించారు. జిల్లా ఆసుపత్రిలో రోగులకు వసతులు, సౌకర్యాలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో సేవలు అందిస్తున్న వైద్యులు, వైద్య సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు జిల్లా ఆసుపత్రికి వచ్చే రోగుల వివరాలను పరిశీలించారు. జిల్లా ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని తెలిపారు. ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉండాలని, అసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా ఆసుపత్రిలో మౌళిక సదుపాయాలు, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ శ్రీనివాస్‌రావు, డిసిహెచ్ఎస్ ప్రదీప్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మూర్తి, తహశీల్దార్ తారాసింగ్, వైద్యులు ఆనంద్‌గోపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి నిర్మాణం తక్షణమే పూర్తి చేయాలి

బిజెవైఎం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు యాదిష్

బ్రిడ్జి వద్ద నిరసన చేస్తున్న బిజెవైఎం నాయకులు

ఇబ్రహీంపట్నం, జూన్ 28, ప్రభాతవార్త: నాగార్జునాసాగర్ రహదారి శేరిగూడ వద్ద అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి నిర్మాణం తక్షణమే పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బిజెవైఎం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు యాదిష్ డిమాండ్ చేశారు. శుక్రవారం బిజెవైఎం అసెంబ్లీ కన్వీనర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెవైఎం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు యాదిష్ మాట్లాడు తూ బ్రిడ్జి నిర్మాణంపై స్థానిక ఎమ్మెల్యే తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. సమస్యను పరిష్కరించని యెడల బిజెవైఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెవైఎం రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పగడాల శ్రీశైలం, బిజెపి కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు నర్సింహ్మారెడ్డి, మండల అధ్యక్షులు శ్రీశైలం తదితరులుఉన్నారు.

30 నుంచి డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ నియామకాలకు పరీక్షలు

పకడ్బందీగా ఏర్పాట్లు : మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 28, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో ఈ నెల 30నుంచి జూలై 4వ తేదీ వరకు డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ నియామకాలకు పరీక్షలు జరుగనున్నట్లు ప్రశాంతంగ సజావుగ జరిగే విధంగ పకడ్బంధీగ ఏర్పాట్లు చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో పరీక్షలకు సంబంధించి సమన్వయ కమిటీ సమీక్షా సమావేశంను నిర్వహించారు. కలెక్టర్ గౌతమ్ పేర్కొంటూ పరీక్షలకు ఎలాంటి లోటుపాట్లు లేకుండ అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ పరీక్షలు ఈ నెల 30నుంచి జూలై 4వ తేదీ వరకు పరీక్షలు జరుగనున్నట్లు తెలిపారు. డివిజన్ అకౌంట్స్ ఆఫీసర్స్ నియామకాలకు పరీక్షలు జరుగుతున్నట్లు, ఉదయం 10గంటల నుంచి 12.30వరకు, మధ్యాహ్నాం 2.30గంటల నుంచి సాయంత్రం 5వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 9.30గంటలలోపు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. మధ్యాహ్నాం పరీక్షలకు 2గంటలలోపు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. ఆలస్యమైతే పరీక్షలకు అనుమతించటం జరగదని కలెక్టర్ అన్నారు.

పరీక్షలు సాఫీగ జరగటానికి ఛీప్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులు సమర్థవంతంగ విధులు నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో నిరంతరం విద్యుత్, త్రాగునీరు, ఫస్ట్‌ఎయిడ్ చికిత్సలకు ఎఎన్ ఎంలను ఏర్పాటు చేయాలని ఆటు వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. సమయానికి అనుకూలంగ ఆర్టీసి బస్సులు నడపాలన్నారు. బయోమెట్రిక్ విధానం అమలులో ఉన్నందున పరీక్షా కేంద్రాలకు రెండుగంటల ముందుగానే చేరుకోవాలని అభ్యర్థులకు సూచించారు. అధికారులు అందరు సమన్వయంతో ఉండి పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ గౌతమ్ సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మహిళా శక్తి విశ్వ వ్యాప్తం.. పర్వతారోహిణి అన్వితా

ఘట్‌కేసర్, జూన్ 28, ప్రభాతవార్త: బలమైన సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చని అన్విత నిరూపించిందని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలోని తన చాంబర్‌లో అంకుశాపూర్‌కు చెందిన పర్వత రోహిణి పడమటి అన్వితను ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, ఎంపిడిఓ గీతరెడ్డిలు సన్మానించారు. పడమటి మధుసూధన్‌రెడ్డి, చంద్రకళ దంపతుల కూతురు అన్విత పర్వతారోహణలో తన ప్రతిభ ద్వారా నిజం చేస్తుందని తెలిపారు. అన్విత ప్రపంచంలోని ఏడు ఎత్తైన పర్వతాలను అధిరోహించాలని సంకల్పంతో 2021లో ఆఫ్రికాలోని మౌంట్ కిలిమంజారో, అంటార్కిటాలోని మౌంట్ మానస్లులతో పాటు ఇటీవల ఉత్తర అమెరికాలోని 20,310 అడుగుల ఎత్తైన మౌంట్‌డేనాలిను అధిరోహించి తన లక్ష్యంలోని 5వ మజినిని పూర్తి చేసిన సందర్భంగా ఎంపిపి అన్వితను సన్మానించి జ్ఞాపికను అందజేసి అభినందించారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి గట్టగళ్ల రవి, సామాజిక కార్యకర్త జీవన్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రవికుమార్, యాదగిరి తదతరులు పాల్గొన్నారు

పర్వతారోహిణి అన్వితను సన్మానిస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

పాఠశాలల్లో వినియోగంలో లేని వస్తువులు తొలగించాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త : పాఠశాలల్లో ఉపయోగంలో లేని వస్తువులను వారం రోజుల్లో తీసివేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ అధికారులను ఆదేశించారు. సోమవారం అమ్మఆదర్శ పాఠశాలల పనులు,మిషన్ భగీరథ ఇంటింటి సర్వేపై మండల ప్రత్యేక అధికారులు,ఎంపిడిపోలు, ఎంపిపోలు ,ఎంఈఓలు,మున్సిపల్ కమిషనర్‌లు,పంచాయతీ రాజ్ ఇఇలతో జూమ్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....పాఠశాలల్లో పేరుకుపోయిన పాత ఫర్నిచర్ ,పాడయిన వస్తువులు,పేరుకుపోయిన పుస్తకాలు,కాగితాలను వారం రోజుల్లో తొలగించి పాఠశాలలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ప్రహారీ గోడలు లేని పాఠశాలలకు ఇనుప కంచేతో ప్రహారీ ఏర్పాటుకు అంచనాలు రూపొందించాలని అధికారులకు సూచించారు.అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టే పనుల్లో ఎలాంటి నాణ్యత లోపం ఉండకూడదని తెలిపారు.విద్యుత్ పనుల్లో భాగంగా తరగతులకు అనుగుణంగా ట్యూబ్ లైట్లు అమర్చాలని అధికారులకు సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలలు మార్గదర్శకాలకు అనుగుణంగా సంబంధిత కంపెనీలకు సంబంధించిన ఫ్యానులను మాత్రమే అమర్చాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలల్లో చేపట్టిన పనులను నాణ్యత పనులను తనిఖీ చేసేందుకు పరిశీలన అధికారులను ,ప్రత్యేక అధికారులను నియమిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.పాఠశాలల్లో చేపట్టక ముందు,పనులు చేసిన తర్వాత ఫోటోలు తీసి సమర్పించాలని కలెక్టర్ సూచించారు.కోడంగల్ మండలం గుండ్లకుంట పాఠశాలలో టాయిలెట్ నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్,జిల్లా పరిషత్ సీఈఓ సుధీర్ ,డిఆర్‌డిఓ శ్రీనివాస్,జిల్లా పంచాయతీ అధికారి జయసుధ,జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి,మిషన్ భగీరథ ఇఇబాబు శ్రీనివాస్,పంచాయతీరాజ్ ఇఇ ఉమేష్,మండల ప్రత్యే అధికారులు రామ్ రెడ్డి,దీపా రెడ్డి,సత్తర్ ,మల్లేశం,వినయ్ కుమార్,గోపాల్ వీర భద్రరావు,ఎస్సి కార్పొరేషన్ ఇడి బాబు మోజీస్ ,తదితరులు పాల్గొన్నారు.

పేదలకు పౌష్టికాహారం అందించాలి

స్టేట్ పుడ్ కమిటీ చైర్మెన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి

అంగన్‌వాడీ చిన్నారుతో మాట్లాడుతున్న పుడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు

కొత్తూర్, జూన్ 28, ప్రభాతవార్త : చిన్నారులు, విద్యార్థులు పేదలకు పౌష్టికాహారం అందించడం రాజ్యాంగం వారికి కల్పించిన హక్కుని రాష్ట్ర పుడ్ కమిటీ అభిప్రాయపడింది.కొత్తూర్ మున్సిపాలిటీలోని అంగన్‌వాడీ సెంటర్, రేషన్ దుకాణం, జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ పీహెచ్‌సీని స్టేట్ పుడ్ కమిటీ సభ్యులు శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు అంగన్‌వాడీ సెంటర్‌లలో చిన్నారులకు, గర్భిణీలకు అందుతున్న సదుపాయాలను తెలుసుకున్నారు. అలాగే చిన్నారులను తూకం వేసి తనిఖీ చేశారు. ఆ తర్వాత వంటశాలకు వెళ్లి భోజనం ఎలా వండుతున్నారో చూశారు. అనంతరం రేషన్ దుకాణానికి వెళ్లి తనిఖీ చేశారు. పేదలకు అందుతున్న బియ్యం గురించి వాకబు చేశారు. అలాగే చక్కెర, గోధుమలు ఎందుకకు ఇవ్వడం లేదని రేషన్ డీలర్‌ను ప్రశ్నించారు. రెవెన్యూ సివిల్ సప్లై అధికారుల సమన్వయ లోపం వల్లే అంత్యోదయ కార్డుదారులకు రేషన్ అందడం లేదని వారు అభిప్రాయపడ్డారు. అనంతరం జడ్పీహెచ్ఎస్‌లో మిడ్‌డే మిల్స్‌ను తనిఖీ చేశారు. ఆ తర్వాత మధ్యాహ్న భోజనం బాగుందని కితాబు ఇచ్చారు. అనంతరం కొత్తూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి అంత సవ్యంగానే ఉందని అన్నారు. ఆ తర్వాత పుడ్ కమిటీ చైర్మెన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.... చిన్నారులు, విద్యార్థులు పేదలకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఒకవేళ వారికి అందకపోతే తమకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అందుకోసం ఫిర్యాదు చేసేందుకు ఏర్పాటు చేయాలని ఆయా శాఖలకు సూచించారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆనంద్‌గోవర్ధన్‌రెడ్డి, శారద, ఎం.భారతి, జ్యోతి, అడిషనల్ కలెక్టర్, రెవెన్యూ ఎంపీ భూపాల్‌రెడ్డి, డిస్టిక్ రూరల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీలత, డిస్టిక్ సివిల్ సప్లై ఆఫీసర్ రాథోడ్, డిస్టిక్ మెడికల్ ఆఫీసర్ వెంకటేశ్వర్‌రావు, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ పద్మజారమని, డిస్టిక్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ రామేశ్వరి, డిస్టిక్ మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ నవీన్‌రెడ్డి, డిస్టిక్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రామారావు, డిస్టిక్ పుడ్ సెఫ్టీ ఆఫీసర్ ఖలీల్, డిస్టిక్ బీసీ వెల్ఫేర్ విమల, విద్యావైద్య స్టాండింగ్ కమిటీ మెంబర్ జడ్పీటీసీ శ్రీలత, ఆర్డీవో వెంకట మాధవరావు, డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీడీవో అరుందతి, నాయకులు దేవేందర్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

నూతన ఆర్థిక విధానాల రూప శిల్పి పివి నరసింహారావు

మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

పీవీ నరసింహారావు జయంతి ఉత్సవంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, జూన్ 28 ప్రభాతవార్త : నూతన ఆర్థిక విధానాల రూప శిల్పి పూర్వ ప్రధాని భారతరత్న పీవీ నరసింహారావు అని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. స్థితప్రజ్ఞుడు బహుభాష గోవిందుడు, నూతన ఆర్థిక విధానాల రూప శిల్పి పూర్వ ప్రధాని భారతరత్న పీవీ నరసింహారావు జయంతి ఉత్సవంలో భాగంగా దేశ రాజధాని ఢిల్లీ తెలంగాణ ప్రభుత్వ ఢిల్లీ అధికార ప్రతినిధి ఏపీ జితేందర్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున అధికారికంగా తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ...పీవీ నరసింహారావు మన తెలంగాణ బిడ్డ కాబట్టి మనం గర్వించదగ్గ విషయమని ఈ సందర్భంగా పీవీ నరసింహారావు చేసినటువంటి వివిధ సంస్కరణలను, దేశ ప్రధానిగా, కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రిగా ఉండి ఆయన చేసినటువంటి కార్యక్రమానలు ఈ సందర్భంగా ఆయన వివరించారు.

ఐదు పడకల ఆసుపత్రి నిర్మాణం షురూ

జేసీబీ సహాయంతో పాతభవనాన్ని నేలకూలుస్తున్న కూలీలు

ఆమనగల్లు, జూన్26, ప్రభాతవార్త: జాతీయ వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ పనులకు శ్రీకారం మొదలైంది. పాత భవనం స్థానంలో కొత్తది నిర్మించేందుకుగాను ప్రస్తుత భవనం కూల్చివేత పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో పిహెచ్‌సీ ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా స్థాయిపెంపు చేపట్టి జాతీయ వైద్య విధాన పరిషత్‌లో విలీనం చేశారు. ఆసుపత్రి స్థాయి పెంపుతో ప్రస్తుత భవనం సరిపోకపోగా దశాబ్దాల క్రితం నిర్మించడంతో అది నేడు శిథిలావస్తుకు చేరుకుంది. దీంతో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త భవనం నిర్మాణం కొరకు రూ. 17.50 కోట్లు మంజూరు చేసింది. నాటి ఆరోగ్యశాఖమంత్రి పన్నీరు హరీష్ రావు చేతులమీదుగా శంఖుస్థాపన చేయగా, ప్రస్తుత ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పనుల వేగవంతానికి ప్రత్యేక చొరవ చూపారు. గత కొన్ని రోజులుగా పాత భవనాన్ని కూల్చే పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రస్తుత భవనం 90శాతంపైగా నేలమట్టమయింది. భవనం కూల్చివేత కారణంగా ఆసువత్రి సేవలను సమీపంలోని ఆయుర్వేద ఆసుపత్రి భవనంతోపాటు, తాత్కాలిక వసతులు ఏర్పాటు చేసుకుని సిబ్బంది ఓపీ సేవలందిస్తున్నారు. కొత్త భవనాన్ని జీ ప్లస్ 1 అంతస్తు నమూన, స్ట్రేర్ (నాలుగువైపుల) లో నిర్మించనున్నట్లు సమాచారం. కాగా ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రి స్థాయిపెంపు, నూతన భవనానికి అడుగులు పడడం ఆమనగల్లు మండలంతోపాటు సరిహద్దు మండలాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గుండ్లపోచంపల్లి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

**మేడ్చల్, జూన్ 28. ప్రభాతవార్త ఃగుండ్లపోచంపల్లి మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని శనివారం మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలోని పలు కాలనీలో అభివృద్ధి పనులు చేయడానికి కౌన్సిల్ ఆమోదించారు. అదే విదంగా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా దోమల నివారణ, శ్రావణ మాసంలో భోనాల కోసం ఆలయాల్లో ఏర్పాట్ల పనులు చేయాలని తీర్మానించారు.మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రభాకర్, కమిషనర్ రాములు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం దృశ్యం

వీధి కుక్కల బెడదను తప్పించాలి : మహేందర్‌గౌడ్

బండ్లగూడలో వీధి కుక్కలను బ్లూక్రాస్ సొసైటీ ప్రతినిదులకు పట్టిస్తున్న మాజీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్.

నార్సింగి, జూన్ 28 ప్రభాతవార్త :

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో అధికారులు స్పందించి వీధి కుక్కల బెడదను తప్పించాలని మాజీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ పేర్కొన్నారు. కార్పోరేషన్ పరిధిలోని డిడి కాలనీ, ఆదర్శ నగర్, వినాయక్‌నగర్, గాయత్రీ నగర్ కాలనీల లో విచ్చల విడిగా వీధి కుక్కలు సంచరిస్తున్నాయని, పలువు రిపై దాడి చేసి కరిచాయని స్థానికులు మహేందర్‌గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన స్పందించి బ్లూక్రాస్ సొసైటీ ప్రతినిధులకు ఈ సమాచారం అందించి వీధి కుక్కలను దగ్గరుండి పట్టించారు. గతంలో వీధి కుక్కల సంఖ్యను తగ్గిం చేందుకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు చేయించామని తెలిపారు. నగరంలోని కుక్కలను నగర శివారుల్లోకి తీసుకొచ్చి వదులుతుండడం వలన బండ్లగూడ కార్పోరేషన్ పరిధిలో వాటి సంఖ్య గణనీయంగా పెరిగి పోయిందన్నారు. పాఠశా లలకు వెళ్లే చిన్నారులు, పనులపై బయటకు వెళ్లే మహిళలనే ఈ విధి కుక్కలు టార్గెట్ చేసుకొని దాడులు చేస్తున్నాయ న్నారు. ప్రజలు ఈ వీధి కుక్కల బారిన పడి మరణించ కముందే కార్పోరేషన్ అధికారులు కళ్లు తెరువాలని, వీటి సంఖ్యను నియంత్రించే పనులు చేపట్టాలని మహేందర్‌గౌడ్ సూచించారు. మహేందర్‌గౌడ్ స్పందన పట్ల కాలనీల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

విద్యార్థులకు బ్యాగ్‌ల పంపిణీ

నార్సింగి, జూన్ 28 ప్రభాతవార్త :

మణికొండ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు శుక్రవారం ఓపెన్ టెక్ట్స్ కంపనీ ప్రతినిధులు స్కూల్ బ్యాగ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కంపనీ ఎండి సంగీత, మణికొండ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొండకల్ల రామకృష్ణారెడ్డిలు మాట్లాడు తూ సర్కారు బడుల్లో రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద బిడ్డలే చదువుతున్నారని, వారికి ఉచితంగా స్కూల్ బ్యాగులు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. సర్కారు సహకా రంతో పాటు దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి సర్కారు బడుల్లో చదువుతున్న విద్యార్థులకు చేయూతనివ్వా ల్సిన అవసరం ఉందన్నారు. నోటు పుస్తకాలు, బ్యాగులు, కంపాస్‌లు, పరీక్షా ప్యాడ్‌లు ఇలా అన్ని రకాలుగా సహకారం అందిస్తే చదువుల్లో ఉత్తమంగా రాణిస్తారన్నారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాంగ్య నాయక్, నాయకులు గంగాధర్, ఏర్పుల కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్తు వ్యవస్థ ఆధునీకరణకు ప్రత్యేక చర్యలు

విద్యుత్తు స్తంభాన్ని ఏర్పాటు చేస్తున్న దృశ్యం

చిక్కడపల్లి, జూన్ 28 ప్రభాతవార్త:

గాంధీనగర్ డివిజన్‌లో విద్యుత్తు వ్యవస్థను ఆధునీకరణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు స్థానిక కార్పొరేటర్ ఎ.పావ నీ వినయకుమార్ అన్నారు. డివిజన్ పరిధిలోని సబర్మతి నగర్‌లో పాత విద్యుత్తు స్తంభంకు షార్ట్‌సర్క్యూట్ రావడంతో బస్తీవాసులు ఆందోళనకు గురైన విషయాన్ని స్థానికులు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ సంబంధిత అధికారులకు సమాచారం అందించడంతో వెంటనే సిబ్బంది వచ్చి యుద్ధప్రాతిపదికన చర్యలకు ఉపక్రమించారు. కొత్తగా విద్యుత్తు స్తంభాన్ని ఏర్పాటు చేయడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. శుక్రవారం కార్పొరేటర్ సూచనల మేరకు బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ ఎం.ఉమేశ్, నాయకులు కుమార్, ఆనందరావు, బస్తీవాసులు నర్సింగ్‌రావు, యాదగిరి, లక్ష్మణ్, చందు తదితరులు పాల్గొన్నారు.

బోనాల నిధుల కోసం దరఖాస్తులు చేసుకోవాలి : ఎమ్మెల్యే

చిక్కడపల్లి, జూన్ 28 ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజక వర్గంలో బోనాలు నిధుల కోసం అమ్మవారి మండపాల నిర్వా హకులు దరఖాస్తులు చేసుకోవాలని స్థానిక శాసనసభ్యుడు ముఠాగోపాల్ కోరారు. ఈ మేరకు అన్ని డివిజన్‌లకు చెందిన అమ్మవారు మంటపాల నిర్వాహకులు వెంటనే సరైన పత్రాల ను అందించాల్సి ఉంటుందన్నారు. డివిజన్‌లలో బోనాల ఉత్సవాలకు సంబంధించి గాంధీనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోగాని, కాచిగూడలోని తుల్జాభవన్‌లోని దేవాదా య ధర్మాదాయ శాఖ అసిసెంట్ కమిషనర్ కార్యాలయంలో అందించవచ్చున్నారు. ఇతర వివరాలకు 9392222117 (ముచ్చకుర్తి ప్రభాకర్)ను సంప్రదించవచ్చని, ఆషా బోనాల ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, త్వరలోనే సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు వివరించారు.

కార్యకర్త కొండయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు

యూసుఫ్‌గూడ, జూన్ 28, ప్రభాతవార్త :

బీఆర్ఎస్ పార్టీ అన్ని వేళల కార్యకర్తలకు అండగా నిలుస్తుం దని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు అన్నారు.గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శస్త్ర చికిత్స చేయించు కున్న కొండయ్యను ఆయన ఇంటికి వెళ్ళి పరామర్శించా రు.రాజీవ్‌గాంధీనగర్ ఏ బ్లాక్ అధ్యక్షులు బీఆర్ఎస్ కార్యకర్త రమేష్ తండ్రి కొండయ్య ఆరోగ్యం గురించి అడిగి తెలుసు కున్నారు. మెరుగైన వైద్యం కోసం తగిన విధంగా వైద్యులతో మాట్లాడి మరింత మెరుగైన వైద్యం అందేలా చేస్తామన్నారు.

జిహెచ్ఎంసి కమిషనర్ అమ్రపాలిని కలిసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

జిహెచ్ఎంసి కమిషనర్‌గా నియమితులైన అమ్రపాలిను అభినందిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త

జిహెచ్ఎంసి కమిషనర్‌గా నియమితులైన అమ్రపాలిని శుక్రవా రం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కమిషనర్‌కు పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందించారు.అంబర్‌పేట నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులు, చేపడుతున్న పనులు, మంజూరు చేయాల్సిన పనులపై ఈ సందర్భంగా కమిషనర్‌తో ఎమ్మెల్యే ప్రస్తావిం చారు. ఎమ్మెల్యే వెంట కమిషనర్‌ను కలిసినవారిలో అంబ ర్‌పేట కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్, బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డిలు ఉన్నారు.

వైభవంగా బుజిలి మహంకాళీ ఆలయ వార్షికోత్సవం

నార్సింగి, జూన్ 28 ప్రభాతవార్త :

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో శుక్రవారం జరిగిన "శ్రీ మహాకాళేశ్వర సమేత బుజిలి మహంకాళీ దేవాలయ" ప్రథమ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. వేద పండితుల మంత్రోచ్చరణలు, మంగళ వాయిద్యాలు, భక్తుల జయ జయ ధ్వనుల మధ్య శ్రీశ్రీశ్రీ జగద్గురువు ఆది శంకరాచార్య హంపీ విరూపాక్ష విద్యారణ్య పీఠాధీశ్వరులు విద్యారణ్య భారతీ స్వామీజీ చేతులపై వార్షికోత్సవ వేడుకలు కన్నుల పండువగా సాగాయి. పందలాది మంది భక్తజనం అమ్మవారిని దర్శించుకొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. కొలిచిన వారికి కొంగు బంగారంగా నిలుస్తున్న అమ్మవారి దర్శనం కోసం భక్తజనం పోటెత్తింది. బండ్లగూడ కార్పోరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్ దంపతులు అమ్మవారి క్రతువులు జరిపించారు. ఈ సందర్భంగా విద్యారణ్య భారతి స్వామి మాట్లాడుతూ దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని తెలిపారు. విశ్వంలోని శక్తిని ఆలయ శిఖరం, ధ్వజ స్థంభాలు లాక్కొని ఆలయానికి వచ్చే భక్తులలోకి ప్రసరింపచేస్తాయన్నారు. ఫలితంగా మనలోని ఆందోళన, భయం, ఆవేదన తగ్గి ప్రశాంతత పెరుగుతుందన్నారు. నిత్యం దేవాలయానికి ఎవరు వెళ్తా రో వారికి ఆయువు, ఆరోగ్యం పెరుగతుందన్నారు.

బండ్లగూడలోని బుజిలి మహంకాళీ ఆలయ ప్రథమ వార్షికోత్సవంలో ప్రత్యేక పూజలు జరుపుతున్న విద్యారణ్య భారతి స్వామీజీ దృశ్యం

పెద్దలంతా విధిగా ఆలయాలకు వెళ్లాలని, వెంట వాం ుసులను తీసుకెళ్లి మన సంస్కృతి, సాంప్రదాయలు ఒంట బట్టించాలన్నారు. ఈ ప్రపంచంలో అత్యంత ప్రాచీ నమైన, శుద్ధమైన, సనాతన ధర్మం మనదేనని తెలిపా రు. ఎవరైనా మనసా, వాచా, కర్మణా సనాతన ధర్మం ను ఆచరిస్తారో వారు చేసే ప్రతీ కార్యంలో విజయం పొందుతారని స్పష్టం చేశారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదయ్య, పుర ప్రముఖులు, పాల్గొన్నారు.

కార్వాన్‌లో జిల్లా కలెక్టర్ పర్యటన

మెహిదీపట్నం, జూన్ 28, ప్రభాతవార్త :

బాల,బాలికలకు నాణ్యమైన విద్యను అందించి, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురుశెట్టి అన్నారు. నేటి బాలలే రేపటి భావిభారత పౌరులన్నారు. శుక్రవారం కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్‌తో కలిసి కలెక్టర్ కార్వాన్‌లో కార్వాన్‌లోని పన్నిపుర ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, గోల్కొండ ఏరియా ఆసుపత్రిలతో పాటు గోల్కొండ ప్రభుత్వ బాల, బాలికల పాఠశాలలను పరిశీలించారు. కార్వాన్‌లో పన్నిపుర ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన 200ల పడకల ను, ఐసీయూతో కూడిన 10 పడకలను, 10 డయాల్సిస్ యూనిట్‌తో పాటు ఆక్సీజన్ ప్లాంట్‌ను ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ తగు చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌లను ఆదేశించారు. ఈ సం దర్భంగా కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ మాట్లాడుతూ..కార్వాన్ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు

గోల్కొండ ప్రభుత్వ బాలికల పాఠశాలలోని విద్యార్థినీలతో మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్.

వెళ్లడం జరుగుతుందని, కోట్లాది నిధులను తీసుకొచ్చి అభివృద్ధి చెస్తున్నాని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో, ఆసుపత్రులలో అన్ని సదుపాయాలతో పాటు అవసరం మేరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వీరి వెంట సా ుానిక కార్పొరేట్లు మహ్మద్ నసీరుద్దీన్, వజీ ఉజ్జమా సిద్దికి, అధికారులు, డాక్టర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్టీఏ అధికారిపై దాడిని ఖండించిన కెకెసి నాయకులు

సైఫాబాద్, జూన్ 28 ప్రభాతవార్త:

కైరతాబాద్‌లోని ఆర్‌టిఏ కార్యాలయంలో రవాణ శాఖ హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్‌పై జరిగిన దాడిని అఖిల భారత అసంఘటిత కార్మికుల, ఉద్యోగుల కాంగ్రెస్ (కెకెసి) తీవ్రంగా ఖండించింది. బాధ్యతయు తమైన ఒక యూనియన్‌కు అధ్యక్షుడిగా ఉన్న అమా నుల్లాఖాన్ గురువారం ఒక అధికారిపై దాడికి పాల్పడ టం చట్టరిత్య నేరమని, తక్షణమే కమిషనర్‌కు క్షమాపణ చెప్పాలని కెకెసి డిమాండ్ చేసింది. శుక్రవారం నారాయ ణగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కెకెసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పింగిళి సంపత్‌రెడ్డి, ఆటో విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుద్రాక్ష మల్లేష్ మాట్లా డుతూ ఆర్‌టిఏ కార్యాలయంలో ఏమైన సమస్యలు ఉంటే పరిష్కారించుకోవాలని, కాని అధికారులపై దాడు లు చేయడం సరికాదన్నారు. గతంలో కంటే ఆర్‌టిఏ కార్యాలయంలో ఏలాంటి సమస్యలు ఉన్న యూనియన్ నాయకులకు సముచితంగా గౌరవించి అధికారులు సాను కూలంగా స్పందిస్తున్నారని వారు తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా ఆటో యూనియన్ నాయకులు చూసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆటో యూనియన్ నాయకులు జి.శరత్ కుమార్, మహ్మద్ ఫరూఖ్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులు నాణ్యతతో పూర్తి చేయాలి

- కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

మూసాపేట్, జూన్ 28, ప్రభాతవార్త

భూగర్భ డ్రైనేజీ పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని ఇండి యన్ బ్యాంక్ నుంచి ఎల్లమ్మ చెరువు నాలా వరకు సుమారు రెండు కోట్ల రూపాయల నిధులతో చేపడుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఉషాముల్లపూడి ప్రధాన రహదరి సమీపంలో ఉన్న శుభోదయ కాలనీ వద్ద వర్షం వస్తే రోడ్డుపై నీరు నిలిచిపోయి, ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరి ఇబ్బందికరంగా ఉండేదని, ఈ పనులు పూర్తయితే పైప్‌లైన్ ద్వారా వర్షపు నీరు, మురుగునీరు సాఫీగా వెళ్లి ఎల్లమ్మ చెరువు వద్ద నాలాలో కలిసిపోతాయని అన్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్‌గౌడ్, షౌకత్‌అలీమున్నా, పోశెట్టిగౌడ్, మోజెస్, వర్క్‌ఇన్స్ పెక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రక్షణ లేని లిఫ్ట్ గుంత..

పేట్ బషీరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త

లిఫ్టు కోసం తీసిన గుంతనే నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణ దారులు క్యూరింగ్ (నిర్మాణానికి నీరు కొట్టేందుకు) సంపుగా వినియోగించడం గమనార్హం. లిఫ్ట్ గుంతలో సుమారు 5 అడుగుల మేరకు నీటిని నింపి దానిని సంపుగా వినియో గిస్తూ, దానిలో మోటర్‌ను ఏర్పాటు చేసి పైప్‌లైన్ ద్వారా నిర్మాణానికి క్యూరింగ్ చేస్తున్నారు. దాని కారణంగానే మేస్త్రి ఆ గుంతలో పడి మరణించాడని విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. లిఫ్టు గుంతకు అడ్డంగా ఎటువంటి రక్షణ చర్యలు తీసుకోకపోవడం, కనీసం జాగ్రత్తలు పాటించకుండా ప్రమా దకరంగా ఉండడంతో సంఘటన చోటుచేసుకుంది. లిఫ్టు గుంత నిండా నీరు ఉండడం, మేస్త్రి మద్యం సేవించి అందు లో పడిపోవడంతో మరణించాడని, లేకుంటే ప్రమాదం జరిగి ఉండేది కాదని తోటి కార్మికుల అభిప్రాయం. ప్రమాదం జరిగిన అనంతరం లిఫ్టు గుంతకు పాత తలుపును అడ్డంగా ఏర్పాటు చేశారు. నిర్మాణదారులు వచ్చిన అనంతరం సుమా రు 11 గంటలకు శవాన్ని పోస్టుమార్టం నిమితనతం గాంధీకి తరలించినట్లు సమాచారం. నిర్మాణంలో ఉన్న అపార్ట్‌మెంట్ లిఫ్ట్ కోసం తీసిన గుంతలో ప్రమాదశాత్తు ఓ మేస్త్రి పడి మరణించిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం జీడిమెట్ల డివిజన్ పరిధి సుచిత్ర సమీపంలోని గ్రీన్ పార్క్‌లో గణేష్ బిల్డర్స్ గ్రౌండ్ ప్లస్ 5 అంతస్తుల అపార్ట్‌మెంట్ నిర్మా ణాన్ని చేస్తున్నారు. నిర్మాణ పనులోన్ల భాగంగా చత్తీస్‌ఘడ్‌కు చెందిన రామ (సుమారు 30ఏళ్లు) మేస్త్రి పని చేస్తున్నాడు. అయితే గతంలో అదే అపార్ట్‌మెంట్‌లో రెండు నెలలు మేస్త్రి పని చేసిన అతను ఇటీవల స్వగ్రామానికి వెళ్లి గురువారం మధ్యాహ్నం తిరిగి వచ్చాడు. వచ్చినప్పటి నుంచి రాత్రి వరకు అతను మద్యం సేవిసూనతనే ఉన్నాడని ప్రత్యక్ష సాక్షులు తెలుపుతున్నారు. అయితే శుక్రవారం ఉదయం లిఫ్టు కోసం తీసిన గుంతలోని నీటిలో పడి శవమై వారికి కనిపించాడు. రాత్రి వరకు తమతోటే ఉన్నాడని, ఏ సమయంలో లిఫ్టు గుం తలో పడ్డాడో తెలియదని, ఉదయం 9 గంటల ప్రాంతంలో లి ఫ్టుగుంత వద్దకు వెళ్తే శవమై కనిపించాడని వాచ్‌మెన్ తెలిపాడు.

అబ్దుల్‌మియాకుంటలో ఆక్రమణలు తొలగించండి : ఆకుల సతీష్

దుండిగల్, జూన్ 28 ప్రభాతవార్త:

గండిమైసమ్మ-దుండిగల్ మండలం, శంభీపూర్ గ్రామ పరిధిలోని అబ్దుల్‌మియాకుంటలో ఆక్రమణల ను తొలగించాలని కోరుతూ భాజపా నాయకులు ఆకుల సతీష్ శుక్రవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఎండిఏ ప్రాథమిక నోటిఫికేషన్ 2019 ప్రకారం అబ్దుల్‌మియాకుంట చెరువు 2.53 ఎకరాల విస్తీర్ణం లో ఉంది. ఇటీవల కాలంలో చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్ ఆక్రమించుకొని సిమెంట్ ప్రీకాస్ట్‌వాల్‌తో రెండు చోట్ల, కిర్చిషీట్‌తో మరోచోట భారీ షెడ్డు నిర్మా ణం జరిగింది. ఫిర్యాదులు రావడంతో అధికారులు ఒక్కచోట మాత్రమే పాక్షిక కూల్చివేతలు చేపట్టి మిగితా నిర్మాణాలు వదిలివేయడంలో అంతర్యం ఏమిటో అన్నారు. బఫర్‌జోన్ ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలు బిఆర్ఎస్ నాయకుని చెందినవి కావడం తోనే కుంటిసాకులు చెపుతూ వారికి సహకరిస్తూ చర్యలు చేపట్టడం లేదన్నారు. చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్‌లోని ఆక్రమణలను పూర్తిస్థాయిలో తొలగిం చడంతో పాటు ఆక్రమణలకు పాల్పడిన వారిపై చట పరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. చెరువు ఆక్రమణకు కాకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు క్రిష్ణారెడ్డి, అతీ ష్, సోనుమూదిరాజ్, శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వరద,మురుగునీటితో సతమతమవుతున్న ప్రజలు

కంటోన్మెంట్,జూన్ 28 ప్రభాతవార్త:

జిహెచ్ఎంసి కంటోన్మెంట్ బోర్డు సరిహద్దుల్లో ఉన్న నాలా నుంచి వరద, మురుగునీరు సాఫీగా పోయేం దుకు శాశ్వత మరమ్మత్తులు చేపట్టక పోవడంతో వెస్ట్ మారేడ్‌పల్లి, ఎల్.శంకర్ నగర్ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని ఎసంవత ్స రాల నుంచి వరద, మురుగునీటి నాలా పై ఓ వ్యక్తి బహుళ అంతస్తులు నిర్మించాడు. అదే విధంగా వరద, మురుగు నీరు సాఫీగా పోయేందుకు నాలాను కబ్జా చేసుకొని బహుళ అంతఎస్తులు నిర్మిస్తున్నాడు. ఆ వ్యక్తికి పదవీ విరమణ చేయబోతున్న ఇంజనీర్లు కొందరు సహకరించి భవన నిర్మాణానికి అనుమతి ఇచ్చినట్లు తెలిసింది. ఈస్ట్,వెస్ట్ మారేడ్‌పల్లి గీతా నర్సింగ్, ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రాంతాల నుంచి వచ్చే వరద నీరు ఈ ప్రాంతాల నుంచి వెళ్ళాలి ్స ఉంది. వరద, మురుగునీరు ఎసాఫీగా వెళ్లేందుకు దారి లేక పోవడంతో ఎల్.శంకర్ నగర్ బస్తీ నిరం తరం మురునీటితో జలమయం అవుతుంది. నాలాను కబ్జా చేసి బహుళ అంతస్తులు నిర్మిస్తున్న సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని, ఆ భవనం పక్కన ఉన్న నాలాపై విచారణ చేపట్టాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్, మోండా డివిజన్ కార్పొరే టర్ కొంతం దీపికలు వేర్వేర్‌గా బోర్డు సిఈఓ మధుకర్ నాయక్ దృష్టికి తెచ్చారు. ఆక్రమణకు గురై న నాలాపై చర్యలు తీసుకుంటామని సిఈఓ హామీ ఇచ్చినట్లు తెలిసింది.

ఆనందరావుకు వెంటనే పోస్టింగ్ ఇవ్వాలి

-గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షుడు, ఓయుజేఏసీ అధ్యక్షుడు శరత్‌నాయక్

చిక్కడపల్లి, జూన్ 28 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014ను అనుసరించి తెలంగాణకు కేటాయించిన అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ ఆనందరావుకు వెంటనే పోస్టింగ్ ఇచ్చి న్యాయం చేయాలని గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షుడు, ఓయుజేఏసీ అధ్యక్షుడు శరత్‌నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన విలేక రులతో మాట్లాడారు. చట్టంనుంచి అనుసరించి రెండు రాష్ట్రాల లో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల విభజన 2022లో జరిగిందని, 22 నెలలుగడుస్తు న్నా ఆయనకు పదవి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని, ఇదే విషయాన్ని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహాకు, వైద్యఆరోగ్య శాఖ ఉన్నతాధికారులను కలిసి వినతిపత్రాలను ఇవ్వడం జరిగిందని, ఈ మేరకు ఐపిఎం డైరెక్టర్ డాక్టర్ శివలీలను కలిసి వినతిపత్రాన్ని ఇవ్వడం జరి గిందన్నారు. జీవో 106ను అనుసరించి తక్షణమే ఆనందరావు కు న్యాయం చేయాలని, లేనిపక్షంలో భవిష్యత్ కార్యాచర ప్రకటిస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో గిరిజన శక్తి వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్బునాయక్, చీఫ్‌కోఆర్డినేటర్ రమేశ్ రాథోడ్, ఓయు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హనుమంతు నాయక్, సతీష్‌నాయక్, సైఫాబాద్ కళాశాల అధ్యక్షుడు మౌలా ల్ నాయక్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజశేఖర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కలవెండి శ్రీనివాసమూర్తి మృతి

చిక్కడపల్లి, జూన్ 28 ప్రభాతవార్త: కళాహృదయులు, ప్రపం చ వ్యాప్తంగా ఎంతో ప్రాముఖ్యం పొందిన ప్రఖ్యాత సాంస్కృ తిక సంస్థ కలవెండి ఫౌండేషన్ అధినేత కలవెండి శ్రీనివా సమూర్తి(77) తీవ్ర అనారోగ్యంతో మృతి చెందారు. గత కొంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీనివాసమూర్తి తుదిశ్వాస విడిచారు. ఆయనకు ఇద్దరు కుమారులు సునీల్, రాజ్ ఉన్నారు. దశాబ్దకాలంగా అమెరికాలోని కాలిఫోర్నియాలో నివాసముంటున్న శ్రీనివాసమూర్తి తెలుగు భాష, సంస్కృతి పురోభివృద్ధికి తన ఫౌండేషన్ ద్వారా వివిధ కార్యక్రమాలు నిర్వహించి అందరి నుంచి ప్రశంసలు అందుకున్నారు. కుటుం బ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు శ్రీనివాసమూర్తి మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వంశీ ఆర్ట్ థియేటర్స్ వ్యవ స్థాపక సభ్యుడైన శ్రీనివాస్‌మూర్తి అంతర్జాతీయ సాంస్కృతిక సంఘం, ఫాస్ ఫిలిం సంస్థల ద్వారా అమెరికాలో అనేక కార్యక్రమాలను నిర్వహించారు. ఆయన మృతి పట్ల ఫాస్ అధినేత, సంస్కృతిరత్న డాక్టర్ కె.ధర్మారావు, సినీదర్శకులు రేలంగి నర్సింహారావు, సినీనిర్మాత తుమ్మలపల్లి రామసత్య నారాయణ సంతాపం తెలిపారు.

ఇండోర్ స్టేడియం అభివృద్ధి పనులు ఎమ్మెల్యే తనిఖీ

జీడిమెట్ల, జూన్ 28, ప్రభాతవార్త

130 సుభాష్ నగర్ డివిజన్ ఎస్ఆర్ నాయక్ నగర్‌లో కొనసా గుతున్న ఇండోర్ స్టేడియం పనులను శుక్రవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కాలనీల అభివృద్ధి కోసం గతంలో కేటాయించిన ఖాళీ స్థలాలలో ఇండోర్ స్టేడియం, పార్కుల అభివృద్ధి వంటి పనులను చేపట్టడం ద్వారా కాలనీ వాసులతో పాటు క్రీడాకారులకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుం దన్నారు. అనంతరం ఇండోర్ స్టేడియంలో చేపట్టవలసిన పను లపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో దూదిమెట్ల సోమేష్ యాదవ్, గుబ్బల లక్ష్మీనారాయణ, యూసుఫ్, ప్రభాకర్, శ్రీనివాస్‌రావు, మల్లికార్జునరావు, బాబి, పూర్ణచందర్ గుప్త, శేషచారి, భాస్కర్‌రెడ్డి, అనిల్, రమణ గణేశన్, రామకృష్ణ, దుర్గారావు, కిరణ్, రాజు, హరిబాబు, వర్మ, రామస్వామి, వేణు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల నాడి తెలుసుకుని సేవలందించిన ఘనత మంద శ్రీధర్‌రెడ్డిదే : వివేకానంద్

కుత్బుల్లాపూర్, జూన్28 ప్రభాతవార్త

ప్రజల నాడితెలుసుకుని ఉత్తమసేవలు అందించడంతో జల మండలి కుత్బుల్లాపూర్ జనరల్‌మేనేజర్, సిజిఎం మంద శ్రీధ ర్‌రెడ్డి తనదైన గుర్తింపు సాధించారని కుత్బుల్లాపూర్ శాసన సభ్యులు కె.పి.వివేకానంద్ అన్నారు. శ్రీధర్‌రెడ్డి పదవీ విరమ ణ సందర్భంగా ఐడిపిఎల్ కాలనీలోని జలమండలి ప్రధాన కార్యాలయంలో జరిగిన వీడ్కోలు సమావేశం జలమండలి డిజిఎం శాకం రాజేశ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భం గా జలమండలి సిజిఎంలు విజయరావు, కె.నాగేంద్ర, కె.కిర ణ్‌కుమార్, డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్ స్వామి తదితరులతో కలిసి ఆయన వీడ్కోలు సమావేశం నిర్వహించారు. సమావేశంలో జలమండలి కుత్బుల్లాపూర్ సర్కిల్ అధికారులు మేనేజర్లు రోహిణి, శివప్రసాద్, అనుష, రమ్య, రవి, పూజిత, ఝాన్సి, అమర్నాద్‌లతో పాటు ఆదర్శనగర్ సంక్షేమసంఘ అధ్యక్షులు, టిఆర్ఎస్ నాయకులు ఏర్వ శంకరయ్య, కుత్బుల్లాపూర్ మున్సి పల్ మాజీ వైస్‌చైర్మెన్ టి.లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు గనులను సింగరేణ

ఘనంగా మాజీ ప్రధాని పివి నరసింహారావు జయంతి

తలకొండపల్లి,జూన్ 28, ప్రభాతవార్త: భారతదేశ మాజీ ప్రధాని పివి నరసింహారావు 103 జయంతి సందర్భంగా శుక్రవారం తెలంగాణ భవన్‌లో పివి నరసింహారావు జయంతి వేడుకలు బిఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిఆర్ఎస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటి ఆర్ హాజరై పివి నరసింహారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తలకొండపల్లి మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్ కేటిఆర్‌తోపాటు హాజరై పివి నరసింహారావుకు నివాళులర్పించారు. అనంతరం పివి నరసింహారావు కూతురు ఎమ్మెల్సీ సురభి వాణిదేవిని శాలువా పూలమాలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

వెండి కొండ రహదారికి మరమ్మత్తులు చేయాలి : బండి గోపాల్



మున్సిపల్ చైర్ పర్సన్ కొలను సుష్మమహేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న స్థానిక కౌన్సిలర్ బండి గోపాల్ యాదవ్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

శంషాబాద్,జూన్ 28, ప్రభాతవార్త: శంషాబాద్ ప్రజల ఇలవేల్పు శ్రీవెండికొండ సిద్దేశ్వరస్వామి దేవాలయానికి వెళ్లే రహదారికి మరమ్మత్తులు చేయాలని శంషాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ స్థానిక కౌన్సిలర్ బండి గోపాల్ యాదవ్, రాజేంద్రనగర్ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, మున్సి పల్ చైర్ పర్సన్ కొలను సుష్మమహేందర్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఎమ్మె ల్యే ప్రకాష్‌గౌడ్ మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మమహేందర్‌రెడ్డిని శుక్రవా రం కలిసి వినతిపత్రం అందజేశారు. త్వరలో వెండికొండ సిద్దేశ్వర వార్షిక జాతర ఉత్సవాలు ఉన్నాయని ఈ జాతరకు వివిధ ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో జనాలు వచ్చిస్వామివారి దర్శనం చేసుకుంటా రని తెలిపారు. మూడురోజులపాటు జరిగే బ్రహ్మోత్సవాలకు సామాన్య భక్తులతోపాటు వీఐపీలు కూడా పెద్ద సంఖ్యలో వస్తారని తెలిపారు. ఇక్కడికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ముందుగానే రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని గోపాల్‌యాదవ్ వారిని కోరారు. ప్రస్తుతం ఉన్న రహదారికి గుంతలు పడి అధ్వానంగా మారిం దని వెంటనే దీన్ని మరమ్మత్తులు చేయాల్సి అవసరం ఉందని ఆయన వారికి వివరించారు. దీనిపై వారు సానుకూలంగా స్పందించి వెంటనే పనులను చేపడతామని హామీ ఇచ్చారు.

శంషాబాద్ డిసిపి రాజేష్‌కు

డిసిపి రాజేష్‌కు శుభాకంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

శంషాబాద్,జూన్ 28, ప్రభాతవార్త: శంషాబాద్ డిసిపిగా బాధ్యతలు స్వీకరించిన రాజేష్‌ను శంషాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శంషాబాద్ డిసిపిగా ఉన్న నారా యణరెడ్డి బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో వచ్చిన రాజేష్ ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. శంషాబాద్ మాజీ ఎంపిపి చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ చిలుక మరి మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డిసిపి రాజేష్‌ను కలిసి శాలువాతో సన్మానించి పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దషాపూర్ మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు వెంకటేష్ గౌడ్, ఇమ్రాన్ సురేష్ నాయక్ శ్రీనివాస్ గౌడ్ క్రిష్ణ ఈశ్వరయ్య ముదిరాజ్ నరసింహ ముదిరాజ్ వెంకటేష్ నవీన్‌రెడ్డి రాజు రమేష్ బన్నీ పవన్ ఇ ంద్రారెడ్డి లింగం గౌడ్ కుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతరహితంగా పశువుల పెంపకం

ఆమనగల్లు, జూన్28, ప్రభాతవార్త: ఆమనగల్లు పట్టణంలో కొంతమంది పశుయాజమానులు బాధ్యతరహితంగా వ్యవహరిస్తున్నా రు. తమ పశువులను గాలికి వదిలివేసినట్లు ప్రవర్తిస్తుండడంతో వాటితో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. పశుపాకలలో ఉండవ లసిన పశువులు జనంలో తిరుగుతూ భయందోళనలకు గురి చేస్తున్నా యి. బాధ్యతతో ఉండవలసిన పశుయజమానులు వాటిని పట్టించు కోకపోవడంతో ఉదయం, రాత్రి సమయాల్లో రోడ్లపైనే జీవిస్తున్నాయి. కొన్ని సందర్భల్లో పశువులు ప్రజలపైకి దాడులకు దిగుతున్నాయి. వృద్దులు, పిల్లలు, మహిళలపైకి దాడి చేయగా గాయపడిన సంధర్భా లు ఉన్నాయి. జనావాసాలలోనే సంచరిస్తున్న పశువులతో పరిసరాలు వాటి వ్యర్థాలతో అపరిశుభ్రంగా మారిపోతున్నాయి. పశుయజమానులు ఇదేమి పట్టన్నట్లు వ్యవహరిస్తుండడంతో ప్రజలు అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇదే సమస్య ఉత్పన్నం కాగా మున్సిపాలిటీ అధికారులు చొరవచూపి పశుయజమానులకు హెచ్చరించి పశువుల ఆగడాలను అరికట్టారు. కానీ గత కొంతకాలంగా పూర్వపు సమస్య ఎదురైన స్పందించేవారు లేకపోవడంతో తిరిగి పశువులు జనావాసాల మధ్య తిరుగుతూ భయందోళనలను రేకెత్తిస్తున్నాయి. అధికారులు మ రోసారి స్పందించి పశువుల సమస్యను పరిష్కరించాలని కోరుతు న్నారు.

కేంద్ర మంత్రిని కలిసిన కీసర బిజేపి నాయకులు

కీసర,జూన్28,ప్రభాతవార్తః కేంద్ర హోం శాఖ మంత్రి బండి సంజ య్‌కుమార్‌ని మర్యాద పూర్వకంగా శుక్రవారం ఢిల్లీలో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభ్వుత్వం ప్రవేశపెడుతున్న

కేంద్ర హోం శాఖ మంత్రి సంజయ్ కుమార్‌ని కలిసిన కీసర మండల నాయకులు

విద్యార్థులకు కార్పొరేట్ ఫీజులభారం

సామాన్య మధ్యతరగతి ప్రజలకు అందని చదువులు

యాచారం జూన్28,ప్రభాతావర్త : ప్రభుత్వాలు మారిన ప్రజాప్రతిని ధులు మారిన ఎవ్వరు మారిన ఈ సమాజం మారకపోవడం దురదృష్ట కరమని ప్రజాసంఘాల సమసమాజ కోరేవారు అభ్యుదయవాదులు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. దేశంలో విద్య, వైద్యం పూర్తిగా ఉచితంగా ఇచ్చిన నాడే సమ సమాజం ఏర్పడు తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా తెలం గాణ రాష్ట్రంలో విద్యా, వైద్యం ఖరీదైన వస్తువుల మారిపోయింది. పేద వాడు విద్యకు దూరమైన కావాలి వైద్యం అందక మృతి చెందాల్సిన పరిస్థితి నేడు ఏర్పడింది. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పేదరికి నిర్మూలన జరిగి ప్రభు త్వ సంక్షేమ పథకాలు మెరుగైన సమాజం ఏర్పడుతుందని భావించిన నేటికి ప్రాథమిక సామాజిక సంక్షేమ పథకాలు అందుబాటులోకి రాకపోవడం బా ధాకరం అంటున్నారు. విద్యారంగంలో స్కూల్‌లు, కాలేజీలలో వారు ఆడిం దే ఆట పాడిందే పాటలా మారింది. ఫీజుల విషయంలో వారు ఏనాడు నోటిను బోర్డుల పైన పెట్టకపోవడం, నోటు పుస్తకాలు ఎమ్మార్పి ధరల కంటే అదనంగా వసూలు చేయడం దురదృష్టకరమని అంటున్నారు. పాఠ శాల యజమాన్యాలను అడిగేనాథుడే కరువై నాడు విద్యార్థుల తల్లిదండ్రులు అడిగితే ఎక్కడ తమ పిల్లలపైనా ప్రభారం పడుతోందోనని వారు భావించి ప్రశ్నించే తత్వాన్ని కోల్పోతున్నారు. చిన్నపిల్లడికి బొలెడన్ని నోటు పుస్తకాల తో వేళ్లో డబ్బులు వసూలు చేస్తున్నారు. విద్యాసంస్థలు ఒక మాఫియాల తయారైనవని ప్రజా సంఘాల వారు ప్రతినిత్యం ఆందోళన వ్యక్తం చేస్తున్న వారిని పట్టించుకోవడం లేదు. సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రైవేటు పుస్తకాల క్రయవిక్రయాలలో ఎమ్మార్పిలకు అమ్మాలని చెప్పి ఆ వెంటనే తర్వాత రోజు ఎమ్మార్పిలకు అమ్ముకోవచ్చని విక్రయించుకోవా లని చెప్పడం దురదృష్టకరమని ప్రజాసంఘాల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికా ర పార్టీలతో కుమ్మక్కైన విద్యాసంస్థలు తమకు నచ్చినట్టుగా వ్యవహరి స్తూ విద్యను కార్పొరేట్‌గా మారుస్తూ లక్షల్లో ఫీజులు వసూలు చేయడం బాధాక రం అంటున్నారు. నిరుపేద మధ్యతరగతి కుటుంబానికి చెందిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు సంపాదించింది.అంతా పిల్లల చదువుల కే కేటాయించడం వారి ఆర్థిక పురోగతిని సాధించలేక పోతున్నామని ఆందోళన చెందుతున్నారు. ముందు న్నోయి వెనుక గోయ్యి అన్న చందంలా మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రుల పరిస్థితి నేడు నెలకొంది. ఫీజులు ఒకపక్క విద్యార్థులకు కావ లిసిన నోటు పుస్తకాలు పాఠ్యపుస్తకాలు మరోపక్క నిత్యం విద్యార్థి స్కూల్‌కి వెళ్లాలంటే పెన్ను పెన్సిల్ చిన్న చిన్న ఖర్చులే అధికంగా ఉంటాయని ప్రైవేట్ పాఠశాలల తీరే ఆందోళనకరంగా ఉందని నిరుపేద విద్యార్థిని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఢిల్లీలో ముఖ్యమంత్రి కెజ్రీవాల్ ప్రభుత్వ విద్యా వ్యవస్థలో తీసుకున్న నిర్ణయం తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి తీసుకుంటే ఎంతో బాగుంటుందని సామాన్య మధ్యతరగతి కుటుంబాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వైద్యం అంటే ఎప్పుడో అనారోగ్యం గురైనప్పుడే అవసరం వస్తుందని విద్య మాత్రం ప్రతి సామాన్య నిరుపేద మధ్యతరగతి కుటుం బంలో అందరికీ నాణ్య మైన విద్య కావాలని ఆశిస్తున్న తరుణంలో కార్పొ రేట్ విద్యాసంస్థలు బరితెగించి ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేయడం దురదృష్టకరం తీరు మార్చుకోక పోతే రాబోవు రోజులలో భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని ప్రజాసంఘాల వారు సంఘసేవకర్తలు అభ్యుదయ వాదులు ఆందోళన హెచ్చరిక చేస్తున్నారు.

పదవి విరమణ పొందిన వారిజను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదు

మండల పీఆర్‌టియు అధ్యక్షుడు రాజశేఖర్

పెద్దేముల్, జూన్ 28, ప్రభాతవార్త: ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని మండల పీఆర్‌టియు అధ్యక్షుడు రాజశేఖర్ అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండలం కందనెల్లి ప్రాథమిక పాఠశాల ప్రదానోపాధ్యాయులు వారిజ పదవి విరమణ కార్యక్రమాన్ని జీపీఆర్ గార్డెన్‌లోనిర్వహించారు. ఈ సం దర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రదానోపాద్యా యులు వారిజ ఎంతో కృషిచేసారని అన్నారు. తోటి ఉపాధ్యాయుల, విద్యార్థు లతో కలసిమెలిసి ఉంటు వారి హృదయాలలో సుస్థిరమైన స్థానం సంపాదిం చుకున్నరని గుర్తుచేశారు. ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది వారిజను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పిఆర్‌టియు ప్రదానకా ర్యదర్శి నవీన్ కుమార్, కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయులు శివకుమార్, మండల నోడల్ అధికారి నర్సింగ్‌రావు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, ఉపా ధ్యాయులు నర్సిములు, విజయ్, ఆనంద్, శ్రీనివాస్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిషేధిత సారాను విక్రయిస్తే కఠిన చర్యలు : ఎక్సైజ్ సిఐ

తహసిల్దార్ ముందు బైండోవర్ చేస్తున్న ఎక్సైజ్ పోలీసులు

పెద్దేముల్, జూన్ 28, ప్రభాతవార్త: ప్రభుత్వ నిషేదిత సారాను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని తాండూరు ఎక్సైజ్ సిఐ బాలగంగాధర్ హెచ్చరించారు. శుక్రవారం పెద్దేముల్ మండలంలోని నెల్లిగడ్డతాండాకు చెందిన మూడవత్ పాండు, చవాన్ రమేష్, మదనంతాపూర్ గోరియాలను తహసిల్దార్ కిషన్ ఎదు ట ఎక్సైజ్ పోలీసులు బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా సిఐ బాలగంగాధర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిషేదించిన సారాను విక్రయించిన, తయారు చేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉపాధి కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, వాటితో తమ జీవనో పాధిని మెరుగు పరుచుకోవాలని సూచించారు. నాటు సార తయారు చేసిన. విక్రయిం చి రెండవసారి పట్టుబడిన రూ. 2 లక్షలు లేదా శిక్ష తప్పదని తహసిల్దార్ కిషన్ హెచ్చరించారు.

జులై 1న తైబజార్, దుకాణాలు అద్దెకు వేలం

పెద్దేముల్, జూన్ 28, ప్రభాతవార్త: జులై1 సోమవారం నాడు పెద్దేముల్ గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రత్యేక అధికారి అఖిల్ కుమార్ అధ్వర్యంలో జీపికు సంబందించిన తైబజార్. 9 దుకాణములు (ఫాపింగ్ కాంప్లెక్స్) వాటర్ పిల్టర్ కేంద్రం తేది 31 మార్చి 2025 వరకు అద్దెకు ఇవ్వడానికి వేలం వేయ నున్నట్లు పంచాయతీ కార్యదర్శి చంద్రప్ప ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సం దర్భంగా పంచాయతీ కార్యదర్శి చంద్రప్ప మాట్లాడుతూ వేలంలో పాల్గొనేవారు ఇంటి పన్ను, నల్లా పన్నులు బకాయిలు ఉండరాదని అన్నారు. వేలంలో పా ల్గొనేవారు ఉదయం 8.30 గం. నుంచి 10 గంటల వరకుఒక్కొక్క వేలంకు రూ. 15 వేలు డిపాజిట్ చెల్లించాలని అన్నారు. ఉదయం 10.30 నుంచి 11.30 వరకు తైబజార్, 11.30 నుంచి 12.30 వరకు సెటర్లు (దుకా ణము లు) 12.30 నుంచి వాటర్ పిల్టర్ వేలం వేయన్నుట్లు చెప్పారు. వేలంలో పై వాటిని దక్కించుకున్నవారు అదే రోజు మిగిలిన మొత్తం రూపా యిలు చెల్లించి రసీదు పొందాలని అన్నారు. తైబజార్ దక్కించుకున్న వారు ఒక్కొ దుకాణము నకు రూ. 25 మాత్రమే వసూలు చేయాలని అన్నారు. ప్రతి వేలమునకు అప్లి కేషన్ ఫీజు రూ. 500 చెల్లించాలన్ని, వాటిని వాపసు ఇవ్వబడదని అన్నారు.

వేతనాలు చెల్లించాలని బస్తీ దవఖానా డాక్టర్ల ఆందోళన

కీసర,జూన్28,ప్రభాతవార్తః గత ఆరు నెలలుగా వేతనాలు చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వ విఫలమైందని రాష్ట్రంలోని బస్తీ దవఖానా డాక్టర్లు శుక్రవారం నగరంలోని వైద్య విధాన పరిషత్ ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నా చేపట్ట డం జరిగింది.ఈ సందర్భంగా నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి డాక్టర్లకు సంఫీభావం తెలిపారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో బస్తీ దవఖానాలో డాక్టర్‌ను వెంటనే నియమించాలని కోరారు.బస్తీ దవాఖానాలో పేదలకు మందులు అందుబాటులో ఉంచాలని కోరారు.రాష్ట్రంలోని అన్ని బస్తీ దవాఖానాలో మౌళిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విపలమైందన్నారు.డాక్టర్లకు వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.గత ఆరు నెలలుగా వేతనాలు లేకపోవ డంతో డాక్టర్ల బ్రతుకులు వీధిన పడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బస్తీ దవఖాన డాక్లర్లు తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలని ఆందోళన చేస్తున్న బస్తీ దవఖానా డాక్టర్లు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

చివరి సమావేశంలో ఎంటీసీలకు సన్మానం ప్రజాసేవ చేయడం అదృష్టంగా భావించా ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్

కొడంగల్,జూన్ 28ప్రభాతవార్త కొడంగల్ మండల సర్వసభ్య సమా వేశం సాదాసీదాగా ముగిసింది.శుక్రవారం కొడంగల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అద్యక్షతన నిర్వహించిన సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొని పలు అభివృద్ది పనులు జరుగాల్సిన పనులు గ్రామాల అభివృద్ది,విద్య.వైద్య తదితర శాఖల ప్రగతి నివేదిక లను చదివి వినిపించారు.అనంతరం ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ మాట్లా డుతు రెండు పర్యాయాలు సర్పంచ్‌గా,మూడు పరా ర్యాయాలు ఎంపీపీగా ప్రజలకు సేవలందించడంలో తనకు సంతృప్తి కలిగించిందని,రానున్న రోజుల్లోను ప్రజలకు సేవలందించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్దికి సహకరించామని అన్నారు.వచ్చే నెల 4తో పదవి కాలం ముగుస్తుండడంతో ఇదే చివరి సమావేశాం కావచ్చని, ఐదు సంవత్సరాల పదవి కాలంలో కొడంగల్ మండల అభివృద్దికి ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో ఎంతో కృషి చేశానని అన్నా రు. అంతకుముందు ఎంపీడీఓ ఉషశ్రీ,ఎంఈఓ రాంరెడ్డి,ఎపీఓ రాములు తదితరులు మాట్లాడుతు గడిచిన 5 ఏళ్ళలో అధికారులు,ప్రజాప్రతి నిధులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎంపీపీ సేవలందించారని ఆయన సేవలను కొనియాడారు.అనంతరం ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ము ఖ్‌తో పాటు ఎంపీటీసీలను ఎంపీడీఓ ఉషశ్రీ,తాజా మాజీ సర్పంచ్‌లు, కార్యాలయ సిబ్బంది పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానిం చారు. సమావేశంలో వైస్ ఎంపీపీ రహిమతుల్లాఖాన్,ఎంపీటీసీలు శ్రీనివాస్‌రెడ్డి,శివప్ప,రాములు,గోవిందమ్మ,రామునాయక్,పంచాయతీరా జ్ ఏఈ రవికిరణ్‌రెడ్డి,ఏఓ లావణ్య,ఇరిగేషన్ డిప్యూటీ ఈఈ కిరణ్, ఏపీఎం వెంకన్న,మాజీ జడ్పీటీసీ భాస్కర్,నందారం ప్రశాంత్, తాజా మాజీ సర్పంచ్‌లు వెంకట్‌రెడ్డి,శంకర్‌నాయక్,పకీరప్ప,సయ్యద్ అంజద్, రమేష్‌బాబు,చిన్న,సాయిలు,బాల్‌రెడ్డ లతో పాటు పంచాయతీ కార్య దర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోటాపోటీగా తైబజార్ వేలం పాట

తైబజార్ వేలం పాటలో పాల్గొన్న పట్టణవాసులు

కొడంగల్,జూన్ 28ప్రభాతవార్త కొడంగల్ పట్టణ కేంద్రంలోని తైబజా ర్‌వేలం పాట పోటాపోటీగా కొనసాగింది.శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మెన్ జగదీశ్వర్‌రెడ్డి,మున్సిపల్ కమీషనర్ బలరారాం నాయక్‌ల అద్వర్యంలో నిర్వహించిన తైబజార్ వేలం పాటకు పట్టణానికి చెందిన పలువురు పాల్గొన్నారు.పోటాపోటీగా కొనసాగిన వేలం పాటలో పట్టణానికి చెందిన సయ్యద్ నాసెర్ హుస్సేన్ రూ.4 లక్షల97 వేలకు దక్కించుకున్నారు.ఈ సందర్భంగా వేలం పాటలో తైబజార్‌ను దక్కించుకున్న నాసేర్ హుస్సేన్‌ను మున్సిపల్ కార్యా లయ సిబ్బంది అభినందించారు.

పది అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు విడుదల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 28, ప్రభాతవార్త పదవతరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు శుక్రవారం వెలువడ్డాయి. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో పదవతరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాల్లో 87.03శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని డిఇఓ విజయకుమారి పేర్కొన్నారు. ఈ నెల 3నుంచి 13వ తేదీ వరకు ఈ పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షల్లో జిల్లా నుంచి 4,881మంది విద్యార్థులు పరీక్షలు రాయగ వీరిలో 4,248మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించా రని ఆమె తెలిపారు. ఈ పరీక్షలకు బాలురు 3,088మంది హాజరు కాగ వీరిలో 2,680మంది ఉత్తీర్ణులయ్యారు. బాలికలు 1793మంది పరీక్షలకు హాజరుకాగ వీరిలో 1,568మంది ఉత్తీర్ణత సాధించారని డిఇఓ విజయకుమారి పేర్కొన్నారు.

తహసీల్దార్‌ను సస్పెంచ్ చేయాలని కలెక్టర్‌కు ఫిర్యాదు

మేడ్చల్, జూన్ 28. ప్రభాతవార్త ః ప్రభుత్వ భూమిని కాపాడుటలో వైఫల్యం చెందిన మేడ్చల్ తహసీల్దార్ శైలజను వెంటనే సస్పెంచ్ చేయాలని లేదా బదిలీ చేయాలని కోరుతూ లంబాడ సంక్షేమ సంఘం ధన్‌రాజ్ నాయక్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. మేడ్చల్ మండలంలోని రావల్‌కోల్ సైదోనిగడ్డ తండా రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 747, 748లో ఉన్న 3.33 ఎకరాల ప్రభుత్వ భూమిని కొంతమంది కబ్జా చేసి ప్లాట్లుగా మార్చి గెస్ట్‌హౌజ్‌లు నిర్మించారని వినతిలో పేర్కొన్నాడు. ఈ విషయమై పలుమార్లు ఫిర్యాదు చేసినా మేడ్చల్ తహసీల్దార్ పట్టించుకోకుండా వారితో కుమ్మక్కై భూమిని కాపాడుటలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించాడు. రూ. 10 కోట్ల విలువ గల ఈ భూమిని కాపాడాలని కోరిన తహసీల్దార్ పట్టించు కుపోగా తనపై అమర్యాదగా మాట్లాడి నన్ను ఉద్దేశ్వపూరితంగా కించపరిచారని, కుల వివక్ష చూపిం చారని పేర్కొన్నాడు. ప్రభుత్వ భూమిని కాపాడుటలో విఫలమైన మేడ్చ ల్ తహసీల్దార్‌ను వెంటనే సస్పెంచ్ చేయాలి లేదా బదిలీ చేయాలని కోరాడు.

సీతారాంపూర్‌లో అంగన్‌వాడీ భవనం వద్ద నాయకులు

అమెజాన్ వెబ్ సర్వీసెస్ సేవలు అభినందనీయం

ఎంపీపీ కోట్ల ప్రశాంతిమహేందర్‌రెడ్డి

షాబాద్, జూన్ 28, ప్రభాతవార్త : విద్యార్థుల కోసం అమెజాన్ వెబ్ సర్వీసెస్ సేవలు అభినందనీయమని ఎంపీపీ కోట్ల ప్రశాంతిమహేందర్‌రెడ్డి అన్నారు. షాబాద్ మండల పరిధిలోని సీతారాంపూర్ గ్రామంలో అంగన్‌వాడీ భవనం సుందరీకరణ అమెజాన్ వెబ్ సర్వీసెస్, సర్ఫ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సుందరీకరణ, మౌలిక వసతులను ఎంపీడీవో ఆపర్ణ, ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్యలతో కలిసి శనివాం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్యార్థుల కోసం అమెజాన్ వెబ్‌సర్వీస్ ఎంతో ఖర్చు చేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగానే షాబాద్ మండలంలో పాఠశాలలను కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పునరుద్దరణలో భాగంగా సంస్థ మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. ప్రచారానికి పోకుండా సమాజసేవ కోసం కోట్ల రూపాయాలు ఖర్చు చేస్తున్న అమెజాన్ వెబ్ సర్వీస్ అందిస్తున్న సేవలను వారు కొనియాడారు. ఈకార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, ప్రత్యేకాధిరి శారధ, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ ఈదుల నర్సింలుగౌడ్, మాజీ సర్పంచులు కొత్త పాండురంగారెడ్డి, ఈదుల కృష్ణగౌడ్, సురేష్‌గౌడ్, అంగన్‌వాడీ టీచర్ మీన, అమెజన్ డేటా సెంటర్ అడ్వజర్ శంకరణ్, సర్ఫ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు సురేష్, నాగరాజు, పంచాయతీ కార్యదర్శి మల్లేష్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

విద్యార్థులకు నగదు,మెమోంటోను అందజేస్తున్న నాయకులు, ఉపాధ్యాయులు

షాబాద్, జూన్ 28, ప్రభాతవార్త : విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని మాజీ ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డి, ఎంపీపీ కోట్ల ప్రశాంతిమహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని హైతాబాద్ ఉన్నత పాఠశాలలో అదే పాఠశాలకు చెందిన వల్లభనేని మాధవి అనే ఉపాధ్యాయురాలు ఈ ఏడాది 10వ తరగతిలో మంచి గ్రేడ్ సాధించిన మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు చెందిన 13మంది విద్యార్థులకు రూ.5వేల చొప్పున నగదును అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయి కి ఎదిగి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురా వాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంఈవో శంకర్‌రాథోడ్, మండల నోడల్ ఆఫీసర్ లక్ష్మణ్, ప్రధానోపాధ్యాయులు వసంత, రాజ్‌గోపాల్‌సింగ్, యామిని,గోవింద్, విష్ణువర్ధన్‌రెడ్డి, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు సుదర్శన్, గౌరవ అధ్యక్షులు యాదయ్య, కార్యదర్శి కృష్ణ, ఉపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, సునీత, నర్సిం హ్మారెడ్డి తదితరులు ఉన్నారు.

వానదేవుడి రాకకోసం శివాలయంలో జయంతి కార్యక్రమాలు

కడ్మూరు శివాలయంలో భజనలు చేస్తున్న భక్తులు,తదితరులు

పూడూరు, జూన్ 28, ప్రభాతవార్త : పూడురు మండల పరిధిలోని కడ్మూరు గ్రామ శివాలయంలో వాన దేవుడి రాకకోసం గత నాలుగు రోజులుగా జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.శుక్రవారం చివరి రోజు ముగింపు సంద ర్భంగా ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన భజన కార్యక్రమంలో గ్రామానికి చెం దిన భక్తులు భారీ ఎత్తున పాల్గొని శ్రీ చిరుతల రామాయణం,శ్రీ రాకంచెర్ల వెంకట దాసులవారి సంకీర్తనలను ఆలాపించారు.ఈ సందర్భంగా చిన్న,పెద్ద తేడా లేకుండా భజన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు నృత్యాలు చేశారు.అనంతరం ఆలయంనుండి గ్రామ శివారులో ఉన్న హనుమాన్ మందిరానికి భజనలు చేస్తూ,దండకాలు వేస్తూ,కొబ్బరికాయలు కొడుతూ భారీ ఎత్తున ర్యాలీగా వెళ్లి బొడ్రాయికి అభిషేకం చేసిన అనంతరం వరద పాయసాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కడ్మూరు,మిట్టక

శంషాబాద్ ఆర్‌బినగర్‌లో విషాదం

కుటుంబ కలహాలతో పిల్లలకు విషం ఇచ్చి తల్లిఆత్మహత్య

చిన్నారుల పరిస్థితి విషమం.. ఆసుపత్రికి తరలింపు

శంషాబాద్, జూన్ 28, ప్రభాతవార్త: కుటుంబ కలహాలతో విసిగిపోయిన యువతి తన ఇద్దరు చిన్నారులకు విషం తాగించి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన శంషాబాద్ పరిధిలోని ఆర్‌బిన గర్‌లో శుక్రవారం జరిగింది. శంషాబాద్ ఆర్జిఐఏ ఇన్‌స్పెక్టర్ బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ ప్రాంతానికి చెందిన సోమశేఖర్ ఇంట్లో లేని సమయంలో ప్రియాంక తన ఇద్దరు పిల్లలు రెండు సంవత్సరాల తొమ్మిది నెలల వయసు కలిగిన అద్విక్ ఏడు నెలల వయసు కలిగిన కూతురు ఆరాధ్యలకు విషం ఇచ్చితాను ఉరివేసుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. కుటుంబ కలహాల కారణంగానే ఈ సంఘటన జరిగినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు ఇద్దరు చిన్నారులను నగరంలోని నీలోఫర్ ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

15 తులాల బంగారం నగదు చోరీ

మొయినాబాద్, జూన్ 28, ప్రభాతవార్త: మొయినాబాద్‌లోని ముస్తఫాహిల్స్ కాలనీలో ఆసియా సుల్తానా అను ఆమె తన ఇంటికి లాక్ వేసి తన బంధువుల వద్దకు ముంబాయికి వెళ్లినారు. అయితే ఆమెకు తెలి సిన సమాచారం మేరకు ఆమె తన బంధువు ఆయిన అబ్దుల్ ఖుద్దీస్ నివా సం బండ్లగూడకి ఫోన్ చేసి మా ఇంటి తలపుల లాక్ బ్రేక్ చేసి తలుపులు తెరువ బడి ఉన్నవి. నువ్వు వెళ్లి చూడమని చెప్పగా ఆమె బంధువు రాత్రి 10.30 గంటలకు వెళ్లిచూడగా తలపుల లాక్ బ్రేక్ చేసి తలుపులు తెరువ బడి ఉన్నవి మరియు బెడ్‌రూమ్‌లోని వస్తువులు అన్నీ అలమార మొత్తం చిందరవందరగా ఉండగా ఆమె పెట్టిన బంగారు నగలు 15 తులాలు మరి యు కొంత నగదు కాబోర్డ్‌లో కనిపంచలేదు. ఈమె లేని సమయంలో ఎవరో గుర్తు తెలియని దొంగలు రాత్రి సమయంలో తాళం విరగొట్టి లోపలికి వెళ్లిపై వస్తువలు దొంగించుకు పోయారు. ఆమె కోరిక మేరకు అబ్దుల్ ఖుద్దీస్ ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసుకున్నారు. మొయినాబాద్ ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా తమ ఇంటికి తాళంవేసి వెళ్లేటప్పుడు తమ చుట్టుపక్కల వారికి లేదా తెలిసిన వారికి చెప్పి వెళ్లాలి. మా పోలీస్‌వారికి తెలియ పర్చినచో ఆ ఏరియాలో పెట్రోలింగ్ పెంచడం జరుగుతుంది.

జాగ్రత్తలు పాటిద్దాం-అధిక దిగుబడులు సాధిద్దాం

-రైతులకు జిల్లా వ్యవసాయాధికారి అంబికా సోని

మనూర్, జూన్ 28, ప్రభాతవార్త: పంటల సాగులో యాజమాన్య పద్ధతులు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని అన్నారు. శుక్రవారం మాయికోడ్ గ్రామంలోని ఎరువుల దుకాణాలను, రైతులు సాగు చేస్తున్న పంటలను సహాయ వ్యవసాయ సంచాలకులు నూతన్‌కుమార్, మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి అంబికా సోని పరిశీలించారు. పత్తి, పెసర, మినుము పంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. గ్రామంలోని ఎరువుల దుకాణాన్ని పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. అమ్మకానికి సిద్ధంగా ఉన్న సరుకుల వివరాల రిజిస్టారును పరిశీలించి ఎప్పటికి అప్పుడు రిజిష్టారులో నమోదు చేస్తూ ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓ సంగమేశ్వర్, రైతులు రాజ్‌కుమార్, శ్రీనివాస్, బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎవిఆర్ పరిశ్రమ కాలుష్యాన్ని నియంత్రించాలి

సంగారెడ్డి టౌన్, జూన్ 28, ప్రభాతవార్త: ఏరైన్ లైఫ్ సూన్స్ ప్రైవేట్ లిమిటెడ్(ఏవిఆర్) పరిశ్రమ వదులుతున్న కాలుష్యాన్ని నియంత్రించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ డిమాండ్ చేశారు. శుక్రవారం పిసిబి కాలుష్య నియంత్రణ కార్యాలయంలో జిల్లా అధికారి గీత సఫారికి ఏవిఆర్ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని అనిల్ వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ సదాశివపేట మండలం యావపూర్ గ్రామంలో రెనా లైఫ్ పరిశ్రమ కాలుష్యాన్ని రాత్రి, ఉదయం సమయాల్లో వదులుతున్నారని, ఫలితంగా ప్రజల ఆరోగ్యాలు నాశనం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే భూగర్భ జాలాలు కలుషితమై పరిశ్రమ పరిసరాల్లోని గ్రామాల్లో పంటలు దెబ్బతింటున్నాయని, మూగ జీవాలు మృత్యువాత పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు పరిశ్రమపై విచారణ జరిపించి కాలుష్యాన్ని నియంత్రించేలా చర్యలు తీసుకోవాలని అనల్ డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకుంటూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కర్మాగారం ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు శివకుమార్, సాయి, మల్లేష్, రాజు ఉన్నారు.

పారిశుధ్య పనులను పరిశీలించిన ఎంపిడివో

కొల్చారం, జూన్ 28 ప్రభాతవార్త: మండల పరిధిలోని కంగోడ్, అంసాన్‌పల్లి, సంగాయిపేట గ్రామ పంచాయతీల్లో శుక్రవారం నిర్వహించిన పారిశుధ్యం, డ్రై డే పనులను ఎంపీడీవో లక్ష్మీ నర్సింలు పరిశీలించారు. సంగాయిపేట గ్రామ పంచాయతీ సమావేశంలో పాల్గొని వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పైప్‌లైన్ లీకేజీలు లేకుండా చూడాలని, మురికికాలువలను శుభ్రపరచాలని, మంచినీటి ట్యాంకుల వద్ద పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. ప్రతి పదిహేను రోజులకు ఒక సారి దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని, మురికి గుంతల్లో ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

హుస్నాబాద్, జూన్ 28, ప్రభాతవార్త : పరిసరాల శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. శుక్రవారం 8వవార్డులో ప్రజలకు తడి, పొడి చెత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రజలు ఇళ్లల్లో పరిశుభ్రత పాటించడంతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. అలాగే ఇంట్లోనే తడి, పొడి చెత్తలను వేరుచేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కమిషనర్ మల్లికార్జున్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రైవేట్ స్కూళ్ల దోపిడీ అరికట్టాలి

హుస్నాబాద్ రూరల్, జూన్ 28,ప్రభాతవార్త : ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థుల తల్లితండ్రుల నుండి అధిక దోపిడికి పాల్పడుతున్నారని బహుజన్ సమాజ్‌పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ పచ్చిమట్ల రవీందర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రయివేట్ పాఠశాలలు నిబంధనలను గాలికి ఒదిలేసి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ విషయంపై మండల, జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి విద్యార్థుల తల్లితండ్రులను దోపిడికి గురి చేయడంతో పాటు పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల శంకర్,నియోజకవర్గ కోఆర్డినేటర్ వేల్పుల రాజు, శరత్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ బుక్స్, సామాగ్రి పంపిణీ

తలకొండపల్లి, జూన్ 28,ప్రభాతవార్త : తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు దాతల సహకారంతో సమకూర్చిన నోట్‌బుక్స్ స్లేట్స్ కంబాక్స్ స్కేల్ పెన్సిల్ మొదలగునవి ప్రధానోపాధ్యాయులు శేఖర్ ఉపాధ్యాయులతో కలిసి పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను ప్రోత్సహించాలని ఎక్సైజ్ శాఖ సిఐ శారదాదేవి జానకి సంధ్య రిషిత ముందుకొచ్చి విద్యార్థులకు నోట్ బుక్స్ స్లేట్స్ కంబాక్స్ స్కేల్ పెన్సిల్ అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమలో ఉపాధ్యాయురాలు పెరిస్ పద్మావతి విద్యార్థులు పాల్గొన్నారు.

టిడి-ఎంపవర్ ఫైనాన్సింగ్ సహకారం

ప్రపంచ స్థాయి బ్యాంకింగ్ మరియు ఫైనాన్సింగ్ ఉత్పత్తులను యాక్సెస్ చేయడానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న మంచి విద్యార్థులకు సహాయం చేయడానికి ప్రతి సంస్థ యొక్క బలాన్ని కొత్త సంబంధం ప్రభావితం చేస్తుంది. టిడి ఎంపవర్ ఫైనాన్సింగ్ కెనడాలో ఉన్నత విద్యను అభ్య సిస్తున్న భారతీయ విద్యార్థులకు బ్యాంకింగ్ అనుభవానిన సులభతరం చేయడంలో సహాయపడటానికి ఒక సహకారాన్ని ప్రకటించాయి.

సాదాసీదాగా సాగిన మండల సర్వ సభ్య సమావేశం

నిన్న ఫోరమ్ లేక వాయిదా,
నేడు 4 గంటలు ఆలస్యం.. మండలాభివృద్ధికి
సమన్వంతో కృషిచేయాలి: ఎమ్మెల్యే సునీతారెడ్డి

వదవి కాలం ముగిసిన ఎంపిటీసి, సర్పంచ్, జేడ్పిటీసిలను సన్మానించిన ఎమ్మెల్యే

కౌడిపల్లి, జూన్ 28, ప్రభాతవార్త: గ్రామాల వారీగా సమస్యలను పరిష్కరించుకునేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులతో ముఖాముఖిగా ఏర్పాటు చేసి చర్చించే మండల సర్వ సభ్య సమావేశం పట్ల నిర్లక్ష్యం నీడలు కమ్ముకున్నాయని చెప్పడానికి కారణం లేకపోలేదు. పక్షం రోజుల క్రితం ఫోరమ్ లేక వాయిదా, శుక్రవారం 3.30 గంటల ఆలస్యంగా కౌడిపల్లి మండల సర్వసభ్య సమావేశం కొనసాగింది. కాగా ఎంపిపి రాజునాయక్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించగా, స్థానిక ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు పదవీ కాలం ముగింపులో చివరి సమావేశం నిర్వహించడం చాల ఆనందంగా ఉందన్నారు. ప్రస్తుతం గ్రామాల్లో సర్పంచులు పదవీకాలం ముగియడంతో గ్రామ ప్రత్యేక అధికారుల చేత పరిపాలన జరుగుతున్నప్పటికీ పదవీ విరమణ పొందిన సర్పంచులు, ఎంపిటీసిలు సమన్వంతో గ్రామాలాభివృద్ధికి కృషి చేయాలని ఆమె తెలిపారు. గత ప్రభుత్వం పెట్టిన పేర్లను మార్చి నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చేస్తున్నట్లు ఆమె ఎద్దేవ చేశారు. అనంతరం పదవీ విరమణ పొందిన ఎంపిటిసిలను, సర్పంచులను, జడ్‌పిటిసిని ఎమ్మెల్యే శాలువాలను కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ మెంబర్ మన్సూర్‌అలీ, జడ్‌పిటిసి కవితా, ఎంపిపి రాజునాయక్, వైస్ ఎంపిపి బోడ్ల నవీన్‌గుప్తా, ఎంపిడిఓ శ్రీనివాస్, తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపిటీసిలు, సర్పంచులు, ఆయా శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

ఆసుపత్రి వద్ద ఆందోళన చేస్తున్న బంధువులు

రక్త హీనతతో యువతి మృతి

-వైద్యుల నిర్లక్ష్యం కారణమంటూ ఆసుపత్రి వద్ద బంధువుల ఆందోళన

గజ్వేల్, జూన్ 28 (ప్రభాతవార్త): గజ్వేల్ పట్టణంలోని సంగాపూర్ రోడ్డులో గల ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో కుకునూర్‌పల్లి మండలం మంగోల్ గ్రామానికి చెందిన మెడబోయిన కళ్యాణి నర్సుగా పనిచేస్తుంది. ఈ క్రమంలో గురువారం రాత్రి ఆకస్మాత్తుగా కింద పడడంతో అక్కడ ఉన్న వైద్యులు ఆమెకు ప్రథమ చికిత్స చేయడంతో పాటు రక్త పరీక్షలు చేయగా ఆమె రక్త హీనతతో బాధపడుతున్నట్లు తెలియడంతో వైద్యులు అప్రమత్తమై సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతిచెందింది. కళ్యాణి బంధువులు గజ్వేల్ పట్టణంలో ఉన్న ప్రైవేట్ ఆసుపత్రి వద్దకు వచ్చి వైద్యుల నిర్లక్ష్యం మూలంగానే కళ్యాణి మరణించిందని పెద్దఎత్తున ఆందోళన నిర్వహించారు. విషయం తెలుసుకున్న గజ్వేల్ సిఐ సైదా సిబ్బందితో అక్కడికి చేరుకొని మృతురాలి బంధువులకు నచ్చజెప్పారు.

ఆరోగ్యం బాగుంటేనే జీవితం బాగుంటుంది : ఎమ్మెల్యే

నారాయణఖేడ్ టౌన్, జూన్ 28,ప్రభాతవార్త: ఆరోగ్యం బాగుంటేన జీవితం బాగుంటుందని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. మండల పరిధిలోని జూకల్ శివారులోని ఎస్టీ బాలుర మినీ గురుకులంలో శుక్రవారం సికిల్సెల్ అనియా వ్యాధిపై నిర్వహించిన అవగాహన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అందుకోవడం తో పాటు శుచి శుభ్రతను విధిగా పాటించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. సికిల్సెల్ అనిమియా వ్యాధి లక్షణాలు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏకరూప దుస్తువులను ఎమ్మెల్యే అందించారు. కార్యక్రమంలో తుక్కపల్లి పిహెచ్‌సి డాక్టర్ హరిణి, గురుకులం ప్రత్యేక అధికారి బాలమణి, నాయకులు సుధాకర్‌రెడ్డి, రమేష్ చౌహాన్, అవుటి శంకర్, పండరిరెడ్డి, సిద్దారెడ్డి, పరశురాం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంభాన్ని పరామర్శించిన ఆంజనేయులుగౌడ్

నర్సాపూర్, జూన్ 28, ప్రభాతవార్త : మండల పరిధిలోని జక్కపల్లి గ్రామానికి చెందిన మహేశ్‌గౌడ్ గురువారం సాయంత్రం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు ఈ మేరకు శుక్రవారం విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ జక్కపల్లి గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మహేవ్‌గౌడ్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ మండల అద్యక్షులు రెడ్డిపల్లి అశోక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణం తనిఖీ

నర్సాపూర్, జూన్ 28, ప్రభాతవార్త : విత్తన, ఎరువుల దుకాణాల దారులు తప్పకుండా ప్రభుత్వ నిభందనలు పాటించాలని నర్సాపూర్ మండల వ్యవసాయాధికారి దీపిక అన్నారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణ పరిధిలోగల విత్తన,ఎరువుల దుకాణాలను ఆమె సందర్శించి తనిఖీ చేశారు. ఈసందర్భంగా విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు నాణ్యతగా ఉన్నాయా లేదా అని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి దీపిక మాట్లాడుతూ విత్తన, ఎరువుల దుకాణాదారులు లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ఎరువులను పిఓఎస్ మిషన్‌ద్వారానే విక్రయించాలని సూచించారు.ఈ దుకాణాదారులు ఎప్పడికప్పుడు వ్యవసాయ శాఖ వారికి రిపోర్టులు అందజేయాలని అదేవిధంగా స్టాక్ రిజిస్టర్‌లు రోజువారి అప్డేట్ చేయాలని ఆదేశించారు. అంతేగాక ఈ దుకాణాల డీలర్లు ప్రభుత్వ నిభందనలు ఉల్లంఘించి నట్లైతే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని వ్యవసాయాధికారి దీపిక హెచ్చరించారు.

ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఎవో దీపిక

పదవీ విరమణ పొందిన హెచ్ఎంను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది : ఎమ్మెల్సీ

పాపన్నపేట, జూన్ 28, ప్రభాతవార్త: ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని ఎమ్మెల్సీ రఘుత్తంరెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎల్లాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొత్తూరు రాజయ్య పదవీ విరమణ పొందట తో శుక్రవారం లక్ష్మీనగర్‌లో అభినందనసభను నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందచేసిన రాజయ్య సేవలను కొనియాడారు. షెడ్యూల్ ప్రకారమే పదోన్న తులు, బదిలీలు జరుగుతాయని చెప్పారు. కార్యక్రమంలో ఎల్లాపూర్ మాజీ సర్పంచ్, మెదక్ జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, పిఆర్ టియు జిల్లా అధ్యక్షులు సబ్బని శ్రీనివాస్, కార్యదర్శి సుంకరి కృష్ణ, రిటైర్డ్ విద్యాధికారులు మోహన్‌రాజ్, నర్సింహచారి, కాంప్లెక్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రతాప్‌రెడ్డి, మహేశ్వర్, శ్రీనివాస్‌రావు, మాలతి, ఉపాధ్యాయులు పంతుల రాజు, తాళ్ల శ్రీనివాస్, విక్రమ్‌గౌడ్, సురేష్, అంజనాచారి, కృష్ణమూర్తి, గణేష్, రాములు, జనార్ధన్, రవీందర్‌రెడ్డి, మల్లేశం, విక్రాంత్ పాల్గొన్నారు.

విద్యార్థులకు బుక్స్, బ్యాగ్స్ పంపిణీ

రామాయంపేట, జూన్ 28, ప్రభాతవార్త : శుక్రవారం సానీక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ మెటీరియల్ పంపిణీ చేశారు. చెన్నైకి చెందిన యస్ఆర్‌యం యూనివర్సిటీకి చెందిన నరేన్, మౌనిస్‌రెడ్డి, సాయి, అశ్విన్ వేదం వారి సహకారంతో రామాయంపేట మండలంలోని ఝాన్సీ లింగాపూర్, సదాశివనగర్ తండా, ఖాజాపూర్ తండా ప్రాథమిక పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు బుక్స్, బ్యాగ్స్, పలకలు, స్టేషనరీ కిట్స్ మరియు బిస్కెట్ ప్యాకెట్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు ధనావత్ శివ, సాయిగౌడ్, అరుణ్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ విద్యార్థులు నరేన్, సాయి, అశ్విన్ పాల్గొన్నారు.

సొంత ప్రయోజనాల కోసమే పార్టీని వీడుతున్నారు

బీఆర్ఎస్వీ విద్యార్థి విభాగం జిల్లా నాయకుడు కర్రె రమేష్

రామాయంపేట, జూన్ 28, ప్రభాతవార్త : పదేళ్లపాటు పార్టీలో ఉండి, ఉన్నత పదవులు పొంది అధికారం కోల్పోగానే వారి స్వార్థం కోసం, స్వప్ర యోజనాల కోసం, వ్యాపార లావాదేవీల కోసం కొంతమంది టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లోకి వెళ్తున్నారని టీఆర్ఎస్వీ విద్యార్థి విభాగం జిల్లా నాయకులు కర్రె రమేష్ తెలిపారు. శుక్ర వారం ఆయన మాట్లాడుతూ నా కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు, చివరి శ్వాస వరకు భారత రాష్ట్ర సమితి పార్టీలోనే ఉంటానని స్పష్టం చేశారు. మతి స్థిమితం లేనోడు, ఆత్మవిశ్వాసం లేనోడు, ఉసరవెళ్లుల్ల పార్టీలోకి మారుతున్నారని విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కొన్ని అనివార్య కారణాల వలన ఓటమి పాలయిందని, ఈ ఓటమి ఒక చిన్న స్పీడ్ బ్రేక్ లాంటిదన్నారు. అధికారం లేకపోవడాన్ని తట్టుకోలేక కొందరు బీఆర్ఎస్ పార్టీ నేతలు, సీనియర్ నాయకులు, నాయకురాలు, కార్యకర్తలు పార్టీని వీడి వెళ్లిపోవడం సిగ్గుచేటని, ఆపదలో ఉన్నప్పుడే అండగా ఉండేది పోయి, తమతమ సొంత లాభాల కోసం, సొంత ప్రయోజనాల కోసం, వారి వారి ఆత్మ గౌరవం చంపుకొని ఇతర పార్టీలకు పోవడం సిగ్గుచేటు అన్నారు. భవిష్యత్తులో తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు.

ముందస్తు పరీక్షలు నిర్వహించడం అభినందనీయం

మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

హుస్నాబాద్, జూన్ 28, ప్రభాతవార్త

వ్యాధులు రాక ముందే మహిళలకు ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. శుక్రవారం ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ మున్సిపాలిటీలో ఆర్పిలు, అధ్యక్షురాళ్లకు నిర్వహించనున్న మందస్తు వ్యాధి నిర్ధారణ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళలకు ముందస్తు పరీక్షలు నిర్వహించడం వల్ల గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ లాంటి పెద్ద పెద్ద వ్యాధులను అరికట్టే అవకాశాలు ఉన్నాయన్నారు. వైద్య పరీక్షలతో పాటు ఈ ఫౌండేషన్ వారు నిరుద్యోగ యువతకు ఆసక్తి గల రంగాలలో శిక్షణ ఇప్పించి ఉద్యోగాలు ఇప్పించడం సంతోషకరమైన విషయమన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, టౌన్ మిషన్ కోఆర్డినేటర్ ముత్యాల రాజు, ప్రతిమ ఫౌండేషన్ ప్రతినిధులు గీతారెడ్డి, కౌషిక్ పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు ఇవ్వాలి

గజ్వేల్, జూన్ 28 (ప్రభాతవార్త): పట్టణంలో గతంలో లక్కీడ్రా ద్వారా తీసిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను లబ్ధిదారులకు అందించాలని గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్సి.రాజమౌళి, పాలకవర్గ సభ్యులు శుక్రవారం ఆర్డీఓ బన్సీలాల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ బన్సీలాల్‌తో చర్చించి అనంతరం మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు ఇవ్వాల్సిందిగా ఆర్డీఓను కోరినట్లు తెలిపారు. ఇళ్లను కేటాయించడంలో జాప్యం జరుగుతుందని, దీనివల్ల లబ్ధిదారులు ఇళ్ల కిరాయిలు కట్టలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని పేర్కొన్నారు. తక్షణమే లక్కీడ్రాలో ఎంపికచేసిన లబ్ధిదారులకు ఇళ్లను అందించాలని, ఇట్టి విషయం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళాలని సూచించారు. ఈ విషయంపై గజ్వేల్ ఆర్డీఓ బన్సీలాల్ సానుకూలంగా స్పందించి త్వరలో డబుల్ బెడ్‌రూం ఇళ్లను లబ్ధిదారులకు కేటాయిస్తామని తెలిపారు. ఆర్డీఓను కలిసినవారిలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, అత్తెల్లి శ్రీనివాస్, బబ్బూరి రజితగౌడ్, బాలమణి శ్రీనివాస్‌రెడ్డి, రహీం, మర్కంటి వరలక్ష్మి కనకయ్య, బొగ్గుల చందు, గంగిశెట్టి చందన రవీందర్, కో-ఆప్షన్ సభ్యులు ఉమర్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, పాలకవర్గ సభ్యులు

నీట్ అభ్యర్థులకు న్యాయం చేయాలంటూ ఎంపి ఇంటి వద్ద ధర్నా

శామీర్‌పేట,(మేడ్చల్ జిల్లా ప్రతినిధి), జూన్ 28, ప్రభాతవార్త

నీట్ అభ్యర్థులకు న్యాయం చేయాలంటూ శామీర్‌పేట సమీపంలోని మల్కాజ్‌గిరి బిజెపి ఎంపి ఈటల రాజేందర్ ఇంటి వద్ద విద్యార్థి సంఘాల నాయకులు, యువజన సంఘాల సభ్యులు ధర్నా చేశారు. నీట్ అభ్యర్థులకు న్యాయం చేయటానికి పార్లమెంట్‌లో సమస్యను ప్రస్తావించాలని ఎంపి ఈటల రాజేందర్‌ను విద్యార్థి, యువజన సంఘాల వారు డిమాండ్ చేశారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా పరిధిలోని శామీర్‌పేట సమీపంలోని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ (బిజెపి) ఇంటి వద్ద ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యుఐ, ఎఐవైఎఫ్ విద్యార్థి,యువజన సంఘాల వారు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. ఈ సందర్భంగ జిల్లా ఎస్ఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు రాహుల్‌యాదవ్, ఎఐవైఎఫ్ యువజన సంఘం జిల్లా కార్యదర్శి సత్యప్రసాద్‌లు మాట్లాడుతూ నీట్ పరీక్షల పేపర్ లీకేజ్‌ల వల్ల నీట్ అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని, నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి ఎంపిగా ఈటల రాజేందర్ పార్లమెంట్‌లో మాట్లాడాలని న్యాయం చేయాలని కోరారు. పేపర్ లీకేజీలు, అవతవకలు, నిర్లక్ష్యం వహించిన కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. నీట్ పరీక్షా ఫలితాలను తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. మళ్లీ పరీక్షలు నిర్వహించాలని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగ నినాదాలు చేస్తూ బిజెపి ఎంపి ఈటల రాజేందర్ ఇంటి వద్ద ధర్నా చ